ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com


నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -287 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 27 ఆగస్టు 2025

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు


## అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు




- కుబుంబ వివరాలు..పథకాల నమోదు
- అందరికీ లబ్ది కలిగేలా పథకాల రీ డిజైన్
- ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు
- రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ
- అధికారులను ఆదేశించిన సిఎం

అమరావతి,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారుమిగతాది 2లో...





# దుష్ప్రచారం కట్టడికి చట్టం అవసరం

- రాష్ట్రం నిలకడగా అభివృద్ధి చెందాలంటే సుస్థిర ప్రభుత్వం కావాలి
- మూడు పార్టీలూ కలిసే ఉంటాయి: పవన్ కల్యాణ్
- అనుమానమేమీ పెట్టుకోవద్దని జనసేన నేతలకు స్పష్టీకరణ
- విశాఖలో 'సేనతో సేనాని' సమావేశాలకు హాజరు
- సోషల్ మీడియాలో మహిళలపై జుగుప్సాకర వ్యాఖ్యలు,
- నేడు ప్రత్యేక ఆహ్వానితులతో భేటీ.. రేపు విస్తృత సమావేశం
- 3 పార్టీలూ కలిసే ఉంటాయి: పవన్
- విశాఖలో 'సేనతో సేనాని' సమావేశాలు



విశాఖపట్నం,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో మరో పదిహేనేళ్లు కూటమి ప్రభుత్వమే ఉంటుందని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి తేల్చిచెప్పారు. మూడు పార్టీలూ కలిసే ఉంటాయని, అందులో అనుమానమేమీ పెట్టుకోవద్దని స్పష్టంచేశారు.మిగతాది 2లో...

# 75 ఏళ్లకు పదవీ విరమణ లేనే లేదు



## ప్రతి జంటా ముగ్గురు పిల్లలను కనాలి

### జనాభా తగ్గకుండా కాపాడుకోవాలి

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

న్యూఢిల్లీ,,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**

ప్రతి భారతీయ జంటకు ముగ్గురు పిల్లలు ఉండాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ప్రతి మహిళకు 2.1 మంది పిల్లలు అనే ప్రత్యామ్నాయ జనన రేటును ఆయన వెల్లడించారు. గురువారం ఆయన ఢిల్లీలో విలేకరుల సమావేశంలో జనాభా అంశంపై మాట్లాడారు. మూడు కంటే తక్కువ జనన రేటు ఉన్న సమాజాలు నెమ్మదిగా అంతరించిపోతున్నాయని నిపుణులు చెబుతున్నారని భగవత్ అన్నారు. కావున, మూడు కంటే ఎక్కువ జనన రేటును కొనసాగించాలని, మిగతాది 2లో...

# ఉత్తర తెలంగాణ అతలాకుతలం

## కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం



- చెరువుల్ని తలపించిన కాలనీలు
- స్తంభించిన జనజీవనం
- పదిమంది మరణించినట్టు డీజీపీ ప్రకటన
- మరో మూడ్రోజులు అతిభారీ వర్షాలే
- శాశ్వత ప్రాతిపదికన హైలెవల్ బ్రిడ్జిలు
- సహాయక చర్యలు ముమ్మరం చేయండి..
- మెదక్ జిల్లా వరద ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే



2లో.

అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి.

# విదేశీ విద్యార్థులకు ట్రంప్ మరో షాక్

- అమెరికాలో 'డ్యురేషన్ ఆఫ్ స్టే' కుదించే ప్రతిపాదన
- నాలుగేళ్లకు మించి ఉండకుండా కట్టడి చేయనున్న ట్రంప్
- విద్యార్థుల వీసాల్లో కీలక మార్పులకు ప్రయత్నాలు



2లో.

# భారీ వర్షాలతో అధికారుల అప్రమత్తం

## అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత

## వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలన్న గొట్టిపాటి

అమరావతి,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు- లోతట్టు- ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. మిగతాది 2లో...



# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు... ఒకరికి ఊరట... ఇద్దరికి నిరాశ

## ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్లు వేసిన దిలీప్, కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్

## పైలా దిలాప్ కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు

## కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్ కు నిరాశ

అమరావతి,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు వ్యక్తులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టు ఈరోజు మిశ్రమ తీర్పు వెలువరించింది. ఒక నిందితుడికి ఊరట కల్పిస్తూ బెయిల్ మంజూరు చేయగా, మరో ఇద్దరి అభ్యర్థనలను తోసిపుచ్చింది.మిగతాది 2లో...



# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

**కుటుంబ వివరాలు..పథకాల నమోదు -అందరికీ లబ్ది కలిగేలా పథకాల రీ డిజైన్**

**అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు**

**(మొదటి పేజీ తరువాయి)**

. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు**
**రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ**
**అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు**

ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని ముఖ్యమం÷-తరి చంద్రబాబు నాయుడు సూచించారు. కమ్యూనిటీ- హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ- హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతో పాటు- ఆధునీకికరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు సీఎం చంద్రబాబు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు- పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రీయల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు... ఒకరికి ఊరట... ఇద్దరికి నిరాశ

**(మొదటి పేజీ తరువాయి)**

వివరాల్లోకి వెళితే, గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంలో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పైలా దిలీప్, రాజ్ కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్ బెయిల్ కోసం ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, రాజ్ కేసిరెడ్డికి వ్యక్తిగత సహాయకుడిగా (పీఏ) పనిచేసిన పైలా దిలీప్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఇదే కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను మాత్రం న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో వారు మరికొంత కాలం జైలులోనే ఉండాల్సి ఉంటుంది. ఈ తీర్పుతో ఒకరికి ఉపశమనం లభించగా, మిగిలిన ఇద్దరికీ నిరాశే ఎదురైంది. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతుండగా, కోర్టు తాజా ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# భారీ వర్షాలతో అధికారుల అప్రమత్తం

**(మొదటి పేజీ తరువాయి)**

అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు. మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (ఏ÷ఎషఘాశష శు ఔషపశస) -టె-లికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒక-టె-ండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటు-న్నట్లు-వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన చేశారు. కృష్ణా నది వరద ప్రవాహం భారీగా పెరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతంగా వస్తోందని చెప్పారు. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారాయన. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లంక గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు ప్రఖర్ జైన్.

# ఉత్తర తెలంగాణ అతలాకుతలం

హైదరాబాద్: -**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**

భారీ వర్షాలు, వరదలతో ఉత్తర తెలంగాణ వణికిపోయింది. రోడ్లు, కాలనీలు, ఇండ్లు, చెరువులు, కుంటలు, కాల్వలు అనే తేడా లేకుండా అన్నీ జలమయం అయ్యాయి. గతంలో ఎన్నడూ ఈ తరహా జలవిపత్తును చూడలేదని స్థానికులు ఆందోళనలు వ్యక్తం చేశారు. గతంలో లోతట్టు ప్రాంతాలే ముంపునకు గురయ్యేవి. ఇప్పుడు లోతట్టు, మెరక ప్రాంతాలనే తేడా లేకుండా అన్నీ నీటమునిగాయి. వరద భీభత్సానికి స్థానిక అధికార యంత్రాంగం చేష్టలుడిగిపోయింది. ఏం చేయాలో పాలుపోని పరిస్థితి. ప్రాణనష్టాన్ని నివారించాలనే ఏకైక లక్ష్యంతో అధికారులు పనిచేశారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది సహాయ చర్యలకు ఆటంకాలు ఏర్పడటంతో, ప్రభుత్వం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అధికారుల్ని సంప్రదించింది. దీనితో ఎయిర్‌ఫోర్స్ అధికారులు ఏరియల్ సర్వే చేసి, ప్రమాదంలో ఉన్న అనేకమందిని హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలో అధికారులతో సమీక్ష నిర్వహించాలని సీఎం భావించారు. కానీ ఆయన హెలికాప్టర్ దిగేందుకు అనువైన ఖాళీస్థలం లేకపోవడంతో, తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశారు. ఆ స్థాయిలో వర్షాలు, వరదలు ఉత్తర తెలంగాణను ముంచెత్తాయి. పంటలు నీట మునిగాయి. వందలాది మూగజీవాలు వరదల్లో కొట్టుకుపోయాయి. వరద ప్రాంతాలన్నీ హృదయవిదారక దృశ్యాలతో చలింపచేస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలతో పదిమంది మరణించారని డీజీపీ జితేందర్ ప్రకటించారు. వచ్చే మూడ్రోజులు కూడా ఇదే తరహా భారీ వర్షాలు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.




భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లాలోని హవేళీఘన్‌పూర్ మండలంలో జరిగిన వరద నష్టాన్ని గురువారం సాయంత్రం ఆయన ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హెలిప్యాడ్ ల్యాండ్ అయిన తర్వాత కలెక్టరేట్‌కు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు, ఎమ్మెల్యేలతో వరదలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పంట నష్టం, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి యుద్ధప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వరద నష్టాల అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవల్ బ్రిడ్జిలు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో వర్షాలు, వరదల వల్ల వాటిల్లిన నష్టానికి సంబంధించిన ఫొటోలతో కూడిన ఎగ్జిబిషన్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఏరియల్ వ్యూ ద్వారా వరదల్ని పరిశీలించిన సీఎం.. ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా నష్టాన్ని స్వయంగా చూశారు. జిల్లాల్లో యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్‌ప్లే చేస్తున్నామని రైతులకు రాబోయే పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని, నానో యూరియాపై రైతులకు అవగహన కల్పించాలని అన్నారు. సీఎం పర్యటనలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతారావు, కలెక్టర రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు.

# 75 ఏళ్లకు పదవీ విరమణ లేనే లేదు

**(మొదటి పేజీ తరువాయి)**ఇది అన్ని దేశాలలో జరుగుతోందని మోహన్ భగవత్ అన్నారు. సరైన వయస్సులో వివాహం చేసుకుని, ముగ్గురు పిల్లలను కనడం వల్ల తల్లిదండ్రులు, పిల్లలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతున్నారు. ముగ్గురు తోబుట్టువులు ఉన్న ఇళ్లలోని పిల్లలు చక్కని నడవడిక నేర్చుకుంటారు. భవిష్యత్తులో వారి కుటుంబ జీవితంలో ఎటువంటి ఆటంకాలు ఉండవు. వైద్యులు చెప్పింది ఇదే... మన దేశ జనాభా 2.1 జనన రేటును సిఫార్సు చేస్తోంది. ప్రతి భారతీయ జంట, దేశ ప్రయోజనాల దృష్ట్యా ముగ్గురు పిల్లలను కనడానికి ప్రయత్నించాలని అయితే, దీనిలో ఒక ఆందోళనకరమైన అంశం ఉంది. జనాభా ఒక వరం కావచ్చు లేదా భారం కూడా కావచ్చు. అందరికీ ఆహారం పెట్టాలి. అందుకే జనాభా విధానం ఉంది. కావున, జనాభా నియంత్రణలో ఉండేలా చూసుకోవడానికి అదే సమయంలో తగినంతగా ఉండేలా చూసుకోవడానికి ప్రతి కుటుంబానికి ముగ్గురు పిల్లలు ఉండాలి. కానీ అంతకంటే ఎక్కువ మంది ఉండకూడదు. వారి పెంపకం సరిగ్గా ఉండేలా చూసుకోవడానికి ఇది అందరూ అంగీకరించాల్సిన విషయం అని అన్నారు.

# విదేశీ విద్యార్థులకు ట్రంప్ మరో షాక్

- **అమెరికాలో 'డ్యురేషన్ ఆఫ్ స్టే' కుదించే ప్రతిపాదన**
- **నాలుగేళ్లకు మించి ఉండకుండా కట్టడి చేయనున్న ట్రంప్**
- **విద్యార్థుల వీసాల్లో కీలక మార్పులకు ప్రయత్నాలు**

అమెరికాలో చదువుకుంటున్న, ఉన్నత చదువుల కోసం ఆ దేశానికి వెళ్లే ప్రయత్నాల్లో ఉన్న విద్యార్థులకు ట్రంప్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే వీసాలపై పలు ఆంక్షలు అమలు చేస్తున్న అమెరికా.. తాజాగా మరో కీలక సవరణకు ప్రతిపాదనలు చేసింది. విదేశీ విద్యార్థులు తమ దేశంలో ఎక్కువ కాలం ఉండిపోకుండా కట్టడి చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీ చేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. స్టూడెంట్ వీసాపై వచ్చిన వారు నాలుగేళ్లకు మించి అమెరికాలో ఉండకుండా నిబంధనలకు సవరణ చేయనుంది. ప్రస్తుతం ఎఫ్-1, జే%-%1 వీసాలకున్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టే' వెసులుబాటును కుదించనున్నట్లు సమాచారం. ఈ వెసులుబాటు ప్రకారం.. విద్యార్థులు ఎంతకాలం చదవాలనుకుంటే అంతకాలం అమెరికాలో ఉండొచ్చు. ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్ వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరు చేయాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతిపాదించింది. విదేశీ విద్యార్థులకు డ్యూరేషన్ ఆఫ్ స్టే వెసులుబాటు వల్ల భద్రతాపరమైన ఇబ్బందులు, అమెరికన్ల ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని పేర్కొంది.

అందుకే కొన్ని రకాల వీసాదారుల నివాస అనుమతులపై పరిమితి తీసుకొస్తున్నామని తమ నోటీసుల్లో పేర్కొంది. ఈ ప్రతిపాదనలను ఫెడరల్ రిజిస్ట్రీలో పబ్లిష్ చేయనున్నారు. ఆ తర్వాత ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించి తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రజాభిప్రాయ సేకరణను తప్పించి తక్షణమే అమలు చేసేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే అవకాశమూ లేకపోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పులు అమలులోకి వస్తే ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటున్న 3.3 లక్షల మంది భారతీయ విద్యార్థులపై అధిక ప్రభావం పడే అవకాశం ఉంది.

# దుష్ప్రచారం కట్టడికి చట్టం అవసరం

**(మొదటి పేజీ తరువాయి)**

'సేనతో..సేనాని' పేరిట జనసేన విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. బీచ్‌రోడ్డులోని బే వ్యూ హోటల్‌లో ఉదయం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పవన్ లెజిస్లేచర్ సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం మిగిలిన నాయకులతోనూ భేటీ అయ్యారు. ఆయా సందర్భాల్లో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ నిలకడగా అభివృద్ధి సాధించాలంటే స్థిరమైన ప్రభుత్వం అవసరమని, ప్రస్తుత రాష్ట్ర పరిస్థితుల రీత్యా టీడీపీ, బీజేపీతో కలిసే జనసేన ముందుకు నడుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని నడిపించే కూటమి విషయంలో ఎవరు, ఎక్కడ, ఏమి మాట్లాడినా జాగ్రత్తగా వ్యవహరించాలని.. అంతా ఏకాభిప్రాయంతో ఉండాలని చెప్పారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై, మహిళలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని అసెంబ్లీలో ఎండగట్టాలని, దానిపై చట్టం తీసుకొచ్చేలా యత్నించాలని సూచించారు. 'దీనిపై నిపుణులతో ప్రత్యేక రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి, సూచనలు తీసుకుందాం. జనసేన సిద్ధాంతాల ఆధారంగా నిర్మితమైంది. ఆ భావజాలానికి ప్రజలు కనెక్ట్ అయ్యారు. పార్టీని ముందుకు నడిపించడంతో యువతదే కీలక పాత్ర. ఆ యువశక్తికి నాయకులు అండగా నిలవాలి' అని సూచించారు. నియోజకవర్గాల్లో సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు.

త్వరలో కార్యకర్తల ఇంట్లో జనసేనాని బస: సుందరపు

పవన్ నిర్వహించిన లెజిస్లేచర్ సమావేశంలో చర్చించిన విషయాలను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎమ్మెల్సీ హరిప్రసాద్ వివరించారు. సోషల్ మీడియాలో మహిళలపై పెడుతున్న పోస్టుల వల్ల ఎదురవుతున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రతపై మంత్రి నాదెండ్ల మనోహర్ మూడు తీర్మానాలు ప్రతిపాదించగా.. ఆమోదించినట్లు తెలిపారు. భవిష్యత్‌లోతమ అధినేత జిల్లాల పర్యటనలు చేసినప్పుడు కార్యకర్తల ఇంట్లో బస చేయాలన్న ప్రతిపాదన వచ్చిందని, దానికి ఆయన అంగీకరించారని వెల్లడించారు. శనివారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగే సభకు 14,500 మంది ముఖ్య కార్యకర్తలను ఆహ్వానించాం. మరో పది వేల మంది కూడా హాజరవుతారు. వారినుద్దేశించి పవన్ మాట్లాడతారు' అని చెప్పారు. 30న నిర్వహించే సమావేశ ప్రాంగణానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టినట్టు మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ప్రీతి అనుమానాస్పద మృతిపై మొదట స్పందించి, అక్కడకు వెళ్లి 2లక్షల మందితో సమావేశం నిర్వహించింది తమ అధినేతేనని విజయకుమార్ చెప్పారు. ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

**విశాఖపై ప్రత్యేక అభిమానం**

విశాఖపట్నం అంటే తనకు ప్రత్యేక అభిమానమని, గతంలో ఇక్కడ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని వస్తే నోవాటెల్ హోటల్ నుంచి బయటకు రాకుండా కట్టడి చేశారని పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత తొలుత విశాఖే వచ్చానని, అప్పుడు కూడా ఇక్కడి ప్రజలు అండగా నిలిచారని, అందుకే పార్టీ సమావేశాలు ఇక్కడ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇక్కడి నుంచి ఏమి చేసినా పార్టీకి, రాష్ట్రానికి మేలు జరుగుతుందనే విశ్వాసం ఉందన్నారు.

# విశాఖపట్నంలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్

విశాఖపట్నంలో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ త్వరలో ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఈ సెంటర్ సాగర నగరం వైజాగ్‌లో నిర్మాణం కానుంది.%అమరావతి, ఆగస్టు 28: విశాఖపట్నంలో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ త్వరలో ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఈ సెంటర్ సాగర నగరం వైజాగ్‌లో నిర్మాణం కానుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు కానుంది. ముంబయికి రెండు రెట్ల సామర్థ్యంతో ఈ సెంటర్ రూపుదిద్దుకోనుంది.విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఇది గ్రీన్ ఎనర్జీ వినియోగంతో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు కల్పించనుంది.హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖపట్నం మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో ఈ డేటా సిటీని అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న కూటమి ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 28:** రైతులకు ఎరువులు, యూరియా అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని మహానంది తహసిల్దార్ రమాదేవి హెచ్చరించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, ఎస్సై రామ్మోహన్ రెడ్డిలతో కలిసి తనిఖీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ..రైతులకు ఎరువులు, యూరియా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. యూరియా ఎరువులను, రసాయనిక ఎరువులు ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు అమ్మితే వారి లైసెన్సులు రద్దు చేసి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.




**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 28:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. నేటి సాయంత్రం బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు మంత్రికి పుస్తకాలు, పెన్నులు అందించి, వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేశారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు ఆ గణనాథుడి ఆశీస్సులు అన్ని వేళలా పుష్కలంగా ఉండాలని, వారి చేపట్టిన అన్ని పనులకు విఘ్నాలు తొలగి ముందుకు సాగాలని సంతోషంగా, సుఖ, శాంతులతో, ఆయురారోగ్యాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి.


## వినాయకుడికి పూజలు నిర్వహించిన

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కుమారుడు శ్రీ దీప్, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ దంపతులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 27:** వినాయకుడి ఆశీర్వాదములతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసినగణనాథునికి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కలెక్టర్ కుమారుడు శ్రీ దీప్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ సర్వ విఘ్నాలను అధిగమించి జయమును కలిగించే వినాయకుడి ఆశీర్వాదములతో ప్రజలందరూ వినాయక చవితి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని వినాయకుడికి పూజల నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## ఏపీ బీజేపీ స్పోక్స్ పర్సన్ గా నంద్యాల సీనియర్ న్యాయవాది.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:** నంద్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఖాదర్ బాద్ నరసింగ రావు ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ స్పోక్స్ పర్సన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి నంద్యాల జిల్లా న్యాయవాదులు, బిజెపి శ్రేణులు, ఆత్మీయులు మిత్రులు, శ్రేయోభిలాషులు, అభినందనలు తెలిపారు. ఖాదర్ బాద్ నరసింగరావు కుటుంబం స్వాతంత్రానికి పూర్వం నుంచే దాతృత్వానికి, సేవకు మారుపేరుగా నిలిచింది. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన వారు హైందవ ధర్మాన్ని ముందుకు తీసుకువెళుతూ, ప్రజలను జాగృతి పరుస్తూ, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటున్నారు. వారు గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున ఎన్టీఆర్ జిల్లాకు పార్టీ పరిశీలకులుగా క్రియాశీలక బాధ్యతలు నిర్వహించారు.

## రాష్ట్రంలోనే తొలిసారి పంచాయితీలో

# చెత్త సేకరణ వాహనం.










**ఆంధ్ర ప్రగతి బనగానపల్లి ఆగస్టు 28:** బనగానపల్లె పట్టణంలో క్లీన్ ఇండియా %-% గ్రీన్ ఇండియా లక్ష్యంగా స్వచ్ఛ బనగానపల్లె కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ మిషన్ %-% డస్ట్ బిన్ లను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. బనగానపల్లె ఎంపీడీవో కార్యాలయంలో 14 టన్నుల సామర్థ్యం గల స్మార్ట్ కాంపాక్టర్ మిషన్ - 28 డస్ట్ బిన్ ల పనితీరును స్వయంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ..బనగానపల్లెలో గతంలో డస్ట్ బిన్ లు లేకపోవడంతో, చెత్తచెదారం రోడ్లు, కాల్వల్లో ఎక్కడపడితే అక్కడ వేసే పరిస్థితి. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలోనే తొలిసారిగా బనగానపల్లె గ్రామపంచాయితీలో రూ. 58 లక్షల పంచాయితీ నిధులు వెచ్చించి స్మార్ట్ కాంపాక్టర్ మిషన్ ను కొనుగోలు చేశాం.రూ. 43 వేల చొప్పున 28 డస్ట్ బిన్ లను... మొత్తంగా రూ. 12 లక్షలతో కొనుగోలు చేయడం జరిగింది.. వీటిని బనగానపల్లె పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటు చేస్తాం.వీటి సహాయంతో ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం చెత్తను సేకరించి, వాహానంలో తీసుకెళ్లి గ్రామానికి దూరంగా చెత్తను వేయడమే లక్ష్యం..ప్రజలు కూడా స్వచ్ఛందంగా పరిశుభ్ర, పారిశుధ్య బనగానపల్లెకు సహాకరించాలి.మన శరీరం, మన ఇళ్లు, పరిసరాలను ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో.. మన వీధి, మన గ్రామాన్ని కూడా అలాగే శుభ్రంగా ఉంచుకోవాలి.

నేడు కొంతమంది ప్రజలు చెత్తను అస్తవ్యస్థంగా వీధుల్లో, కాల్వల్లో వేయడం వల్ల గ్రామ పంచాయితీ కార్మికులకు కూడా శ్రమకు మించి భారంగా మారుతోంది. మన పట్టణం బనగానపల్లెను పరిశుభ్రంగా, ఉత్తమ పంచాయితీగా మార్చుకుందాం.

గత ఏడాది కాలంగా బనగానపల్లెలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో ప్రజలంతా పారిశుద్ధ్యంగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలి. రాష్ట్రంలోనే బనగానపల్లె పారిశుద్ధ్య గ్రామంగా పేరు వచ్చేలా మనమంతా స్వచ్ఛంధంగా కృషి చేయాలి. నా సతీమణి బీసీ ఇందిరమ్మతో కలిసి బనగానపల్లెను ప్లాస్టిక్ రహితంగా, పర్యావరణ అనుకూలంగా, పారిశుద్ధ్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే బనగానపల్లెలో భారీ ఎత్తున నిధులు కేటాయించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాం. కేవలం 6 అడుగులు ఉన్న వీధుల్లో సైతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయగలిగాం.

ప్రజల సహకారం లేనిదే ఏమీ చేయలేం మీ అందరి సహాకారంతో బనగానపల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

## పోలీస్ కార్యాలయంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు.

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 28:** నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వినాయక చవితి వేడుకలను ఘనంగా మరియు శాస్త్రోక్తంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మరియు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్.యుగంధర్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో హడావిడిగా ఉండే పోలీసు జీవితంలో వినాయక చవితి సందర్భంగా ఈ విధంగా సిబ్బందితో కలిసి ఆ విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా పోలీస్ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొల్పిందని ఎస్పి అన్నారు. ఈ సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. విఘ్నాలకు అధిపతి అయిన విఘ్నేశ్వరుడి కరుణ, కటాక్షాలు, జిల్లా పోలీస్ సిబ్బంది మరియు జిల్లా ప్రజలపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖంగా సంతోషంగా జీవితాన్ని గడిపేలా ఆ గణనాథుడు దీవించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్. యుగంధర్ బాబు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు ను రద్దు చేసుకోకుంటే మరో విద్యుత్ పోరాటం.

### అమరవీరుల సాక్షిగా ప్రతిజ్ఞ చేసిన సిపిఎం నాయకులు, కార్యకర్తలు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:** చంద్రబాబు నాయుడు స్మార్ట్ మీటర్ల విధానానికి స్వస్తి పలకాలని, లేకుంటే ప్రజల ఆగ్రహాన్ని సవిచూడాల్సి వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ హెచ్చరించారు.నరేంద్ర మోడీకి తలోగ్గి ఆదానికి మో కారిల్లుతున్నాడని రమేష్ కుమార్ చంద్రబాబు నాయుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం నంద్యాల పట్టణంలోని సిపిఎం కార్యాలయం లో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ అధ్యక్షతన జరిగిన విద్యుత్ అమరుల సంస్మరణ సభలో..విద్యుత్ పోరాటంలో అమరులైన విష్ణు వర్ధన్ రెడ్డి,రామకృష్ణ, బాలస్వామిల చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సీనియర్ నాయకులు తోట మద్దులు పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.అనంతరం గత 25 సంవత్సరాల కిందట ఆగస్టు 28న జరిగిన బషీర్ బాబు లో జరిగిన విద్యుత్ పోరాటంలో అమరులైన వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తామని నాయకులు కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ మీటర్లను ప్రతి ఇంటికి, వ్యాపార సముదాయలకు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం చెప్పడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించిన వ్యవసాయ మోటార్లకు పట్టిన తిరస్కరించాలని, పగలగొట్టాలని చూపిన చంద్రబాబు, నారా లోకేష్ తండ్రి కొడుకులు అధికారం చేపట్టాక స్మార్ట్ మీటర్లు బిగించాలని చెప్పడం చూస్తే మోడీకి పూర్తిగా లొంగిపోయారని, ఆధాని మోడీలకు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బానిసగా మారిందన్నారు.చంద్రబాబు నాయుడు గత సంవత్సరం కాలంగా రూ.15 వేల కోట్లు ప్రజల పైన భారం వేశాడని మరో 12 వేల కోట్లు భారం వేస్తున్నాడని ఆరోపించారు. గతంలో విద్యుత్ చార్జీలు పెంచినందుకే నా పవర్ పోయిందన్న చంద్రబాబు ప్రజలు వ్యతిరేకిస్తున్న వారిని భయభ్రాంతులకు గురిచేసి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. గతంలో నెలకు ఒక్కసారి బిల్లులు చూసుకునే పరిస్థితి నుండి రోజు కరెంట్ బిల్లులు చూసుకోవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో మళ్లీ విద్యుత్ చార్జీలు పెంచాబోతున్నాడని వచ్చే 4 ఏళ్లలో విద్యుత్ చార్జీల షాక్ చంద్రబాబు నాయుడు కు తగల బోతుందని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టడం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని, వారిలో చైతన్యం తేవాలని ఆయన సీపీఎం శ్రేణులకు పిలుపునిచ్చారు.స్మార్ట్ మీటర్ కు వ్యతిరేకంగా పోరాటం చేసినప్పుడే విద్యుత్ అమరులకు నిజమైన నివాళ్లు అర్పించిన వాళ్లం అవుతామని అమరుల పోరాట స్ఫూర్తితో స్మార్ట్ మీటర్ల పై పోరాటాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు తోట మద్దులు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల విషయం లో చంద్రబాబు కేంద్రం కనుసన్నుల్లో నడుస్తున్నాడన్నారు.చంద్రబాబు దుర్మార్గమైన చర్యలను ప్రజలు ఖండించాలన్నారు.ఆదానికి గులాం చేసే చంద్రబాబు నాయుడు విధానాలను తిప్పికొట్టాలని స్మార్ట్ మీటర్ల విషయంలో ప్రభుత్వం మెడలు వంచాలని మద్దులు అన్నారు.సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే ఎం డి గౌస్, వెంకట లింగం లు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి గా ఉన్న జగన్ మోహన్ రెడ్డి 25 వేల కోట్లు ప్రజల పైన భారం వేశారని.ఆదానికి జగన్ అమ్ముడు పోయాడని ఆరోపించారు. ఎన్నికల ముందు జగన్ విద్యుత్ సంస్కరనలను వ్యతిరేకించిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక పాత పద్ధతినే అమలు చేస్తున్నాడని, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపైన విద్యుత్ చార్జీల బారాన్ని వేయబోతున్నాడని తెలిపారు. కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం రాజు నాయక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మౌలాలి, పట్టణ కమిటీ సభ్యులు జైలన్,సీనియర్ నాయకులు రామరాజు, మాదల శ్రీనివాసులు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్బిసి మెయిన్ కెనాల్ కు అడ్డుకట్ట వేసిందెవరు..?

## ఎడమ గట్టు నరికేసి ఎస్కేప్ ఛానల్ కు కృష్ణా జలాలు మళ్ళించిందెవరు..?

### రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:**
బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్‌లోని ఎస్సార్ బీసీ రెగ్యులేటర్ ద్వారా ఎస్ఆర్బిసి ప్రధాన కాలువకు కృష్ణా జలాలు అందకుండా శాశ్వత అడ్డుకట్ట వేసి ఎడమవైపున వున్న కట్టను అడ్డంగా నరికేసి ఆ నీటిని ఎస్కేప్ ఛానల్‌కు మళ్లించడం రాయలసీమ గొంతు కోయడమేనని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఉన్న అభ్యంతరాలను, రాయలసీమ హక్కులకు గండి కొట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల పరిరక్షణకు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర జలవనరుల శాఖ ప్రధాన కార్యదర్శికి బొజ్జా దశరథరామిరెడ్డి మెయిల్ ద్వారా లేఖను పంపారు.
గురువారం నంద్యాల పట్టణంలోని సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ..
కృష్ణా జలాల వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 13.08.2005న జారీ చేసిన జీ.ఓ. నెం. 170 లో, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన 120 టీఎంసీల నీటిని శ్రీశైలం జలాశయం నుండి 30 రోజుల్లో అందించాలన్న లక్ష్యంతో అనేక కీలక నిర్ణయాలు తీసుకుందనీ వాటిలో ప్రధానంగా
1.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44,000 క్యూసెక్కులకు పెంపు.
2.శ్రీశైలం కుడి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని రోజుకు నాలుగు టీఎంసీలకు పెంపు.
3.బనకచర్ల వద్ద అదనపు రెగ్యులేటర్ నిర్మాణం.
4.ఎస్ ఆర్ బి సి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 22,000 క్యూసెక్కులకు పెంచడం (బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి గోరుకల్లు రిజర్వాయర్ వరకు వరకు)



5.గాలేరునగరి ప్రాజెక్టుకు అవసరమైన ప్రత్యేక కాలువలు, నిర్మాణాలు (గోరుకల్లు నుండి అవుకు రిజర్వాయర్ వరకు).ఈ కార్యక్రమాలలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, శ్రీశైలం కుడి ప్రధాన కాలువ మరియు బనకచర్ల వద్ద అదనపు రెగ్యులేటర్ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. అయితే, ఎస్సార్ బీసీ మరియు గాలేరునగరి ప్రాజెక్టులకు అత్యంత అవసరమైన ఎస్ఆర్బిసి ప్రధాన కాలువ విస్తరణ నిర్మాణాలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వలన, ఇరవై సంవత్సరాల తరువాత కూడా 12,000 క్యూసెక్కుల నీటినీ తీసుకోలేని దుస్థితి నేటికీ కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలనపరమైన అనుమతులు లభించి రెండు దశాబ్దాలు గడిచినా కాలువ సామర్థ్యాన్ని పెంచకపోవడం, రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధి పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి, నిర్లక్ష్యాలను ప్రశ్నించే పరిస్థితి ఏర్పరిచిందన్నారు.
ఈ నిర్లక్ష్యానికి పరాకాష్టగా, ఎస్ ఆర్ బి సి రెగ్యులేటర్ ద్వారా విడుదలైన నీరు గోరుకల్లు రిజర్వాయర్‌కు చేరకుండా శాశ్వత అడ్డుకట్ట వేయడం, ఆ నీటిని ఎస్కేప్ ఛానల్ ద్వారా కుందూ నదిలోకి మళ్లించడం జరిగిందనీ.. ఇది రాయలసీమ ప్రాజెక్టుల అసలు ఉద్దేశ్యాన్ని పూర్తిగా విస్మరించడమే కాకుండా, రాయలసీమ ప్రజల సాగునీటి హక్కులపై బహిరంగ దాడి వంటిదేనని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ ప్రధాన కార్యదర్శి గారికి వ్రాసిన లేఖలో కొన్ని కీలక అంశాలను ప్రస్తావిస్తూ..ఎస్సార్ బీసీ రెగ్యులేటర్ ద్వారా ఎస్ ఆర్ బి సి ప్రధాన కాలువకు కృష్ణా జలాలు వెళ్లకుండా శాశ్వత అడ్డుకట్ట వేసి, ఆ నీటిని ఎస్కేప్ ఛానల్ కు మళ్లించే నిర్మాణాలను పూర్తి చేశారు... ఈ పనులకు పాలనపరమైన అనుమతులు ఎవరు, ఎప్పుడు ఏ లక్ష్యంతో ఇచ్చారో తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే, రాయలసీమకు ద్రోహం తలపెట్టిన, ఈ చర్యలకు పాల్పడిన బాధ్యులైన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బొజ్జా తన లేఖలో ప్రధాన కార్యదర్శిని డిమాండ్ చేసారు.అదే విధంగా ఎస్సార్ బీసీ ప్రధాన కాలువ ద్వారా కృష్ణా జలాలు గోరుకల్లు రిజర్వాయర్‌కి చేరడానికి ఉన్న అడ్డంకులను తొలగించి, 22000 క్యూసెక్కుల సామర్థ్యానికి తక్షణమే పెంచాలని విజ్ఞప్తి చేసారు.రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టుకు నీరు అందించి, రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం తన బాధ్యతగా చొరవ తీసుకోవాలని అందుకు తగ్గట్లుగా కార్యాచరణ చేపట్టాలని జలవనరులశాఖ ప్రధాన కార్యదర్శిని కోరారు.

# శ్రీశైల పుణ్య క్షేత్రాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి విడదీయ వద్దు అంటూ ప్రచారం చేద్దాం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 28:**
కర్నూలు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు రామరాజు అధ్యక్షతన బుధవారం బ్రాహ్మణుల విస్తృత స్థాయి సమావేశం కర్నూలు నగరంలో జరిగింది. ఈ సమావేశం లో బ్రాహ్మణులు రామకృష్ణ, కాళీప్రసాద్, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడివెళ్ళ సర్దేశాయ్ కృష్ణమూర్తి రావు, జిల్లా కార్యదర్శి దేశాయ్ గురురాజారావు, జిల్లా ప్రజా ప్రతినిధులు ఆలూరు వాయు జీవోత్తమరావు, ప్రముఖ న్యాయవాది, గౌరవ సలహాదారు ఎమ్మిగనూరు దేశ్ పాండే అనంతరావు హైకోర్టు న్యాయవాది పత్తికొండ నుండి యం కె నాగరాజ రావు, రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్, అధ్యక్షులు విశ్వంలు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి శ్రీశైలంను ప్రకాశం జిల్లా మార్కాపురం క్రొత్తగా ఏర్పడే జిల్లాలో విలీనం చేయడం కొరకు ఉద్యమాలు చేయడం అన్యాయం అని, , అది సరైనది కాదని మేమంతా ఈ నిర్ణయాన్ని ఏకధాటిగా ఖండిస్తూ మేము కూడా సేవ్ శ్రీశైలం, నంద్యాల జిల్లా లోనే శ్రీశైలం కొనసాగాలనే ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు శ్రీశైలంకు ఉన్న అనుబంధం గురించి బ్రాహ్మణులు వివరించడం అయినది ,ఈ యొక్క ఉద్యమాన్ని మార్కాపురం వాసులు విరమించుకొని మునపటిలాగే ఉమ్మడి జిల్లాలలో శ్రీశైలాన్ని ఉంచాలని కోరుతూ ఉన్నామని కోరారు. రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చు రగర్చడానికి స్వార్థం కోసం కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇలా ప్రజలను మోసం చేయడం, మభ్యపెట్టాలను కోవడం మంచిది కాదని ప్రభుత్వానికి విన్నపాన్ని తెలియజేస్తున్నా అన్నారు. ఇది ఇలాగే కొనసాగకుండా ఉండాలని, కోరుకుంటున్నాము.లేకపోతే ఉద్యమం తీవ్రతరంగా ఉంటుందని తెలియజేస్తున్నామని కర్నూలు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నాయకులు తెలిపారు.







# నకిలీ పత్రాలు సృష్టించి భూ కబ్జాదారులపై పీడీ యాక్ట్ ను నమోదు చేయాలి.

### నకిలీల వల్ల నంద్యాల ను కాపాడండి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:**
నంద్యాల జిల్లా కేంద్రంలో రోజురోజుకు భూ కబ్జాదారులు పెట్రేగిపోతున్నారని అమాయకులపై బెదిరింపులు దాడులు నిర్వహిస్తూ భయం భ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిపై జిల్లా పోలీస్ అధికారులు పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని. నకిలీల వల్ల నంద్యాల ను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంగా ఏర్పడి నప్పటి నుండి నంద్యాల పట్టణంలో భూకబ్జాదారులు అక్రమంగా నకిలీ పత్రాలను సృష్టించి తప్పుడురిజిస్టర్ లతో భూములను కబ్జా చేసి అసలైన వారసులు వస్తే వారిపై భౌతికంగా దాడులు నిర్వహిస్తున్నారని అందుకు ఉదాహరణ పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త గెలిపి రామకృష్ణ గారి పై దాడి సంఘటన ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీ నాయకుడుగా చలామణి అవుతూ అధికార పార్టీ ముసుగులో భూకబ్జాలు రౌడీయిజాలు ఎక్కువ కావడం పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తి నట్లు ఉండడం వలన దాన్ని అలుసుగా తీసుకొని భూకబ్జాదారులు పెట్రేగి పోతున్నారని అటువంటి వారిపై పిడి ఆక్ట్ నమోదు చేసి కఠిన శిక్షలు ద్వారా వారికి భయం ఏర్పడుతుందని వెంటనే ఇటువంటి వారిపై జిల్లా పోలీస్ యంత్రాంగం చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.




# స్మార్ట్ మీటర్లను రద్దు చేయకపోతే మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:**
రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించి. స్మార్ట్ మీటర్లను రద్దు చెయ్యకపోతే 2000 సంవత్సరం నాటి విద్యుత్తు ఆందోళన ఉద్యమం తప్పదని ఆ ఉద్యమంలో నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది నేడు కూడా తెలుగుదేశం అధికారంలో ఉంది కనుక ప్రజలపై విద్యుత్ వారాలు వేస్తే బషీర్ బాగ్ విద్యుత్ ఆందోళన తప్పదని అందుకు తెలుగుదేశం పార్టీ బాధ్యత వహిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్.ఉమ్మడి జిల్లా ఏఐ టియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి మురళీధర్. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి లక్ష్మీదేవి ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్.హెచ్చరించారు.
పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ కాంప్లెక్స్ వద్ద సిపిఐ శాఖ కార్యాలయంలో నాటి ఉద్యమంలో అమరులైన బాలస్వామి. రామకృష్ణ .విష్ణు వర్ధన్ రెడ్డి. ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించి అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడు తెలుగుదేశం పార్టీ స్మార్ట్ మీటర్లు ఇండ్లకు బిగించేందుకు వస్తే




మీట్లర్ల ను పగలు గొట్టండి అని మేం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలుపరచకుండా తూట్లు పొడుస్తున్నారని ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ ఆందోళనలో భాగంగా 2000 సంవత్సరం ఆగస్టు 28న నాటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచబ్యాంక్ షరతులకు తలొగ్గి ప్రైవేటీకరణ విధానాల అమలు, విద్యుత్‌రంగ సంస్కరణల్లో భాగంగా చంద్రబాబు సర్కార్ విద్యుత్‌చార్జీలు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయని గణనీయంగా పెరిగిన గృహావసరాల కరెంట్ చార్జీలను తగ్గించాలంటూ పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వెల్లువెత్తినా సీఎం చంద్రబాబు పట్టించుకోలేదు. తొలుత సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ, ఇతర వామపక్షాలు కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టాయనిదాదాపు నాలుగు నెలలపాటు సాగిన నిరసనల సందర్భంగా 25 వేలకు పైబడి కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయని మరోవైపు అప్పటి సీఎల్పీ నేత రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలోనూ విద్యుత్ చార్జీల ఉద్యమం ఉధృతమైంది. ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 90 మంది ఎమ్మెల్యేలతో విపక్షనేత డాక్టర్ వైఎస్సార్ నిరవధిక నిరాహారదీక్షను మొదలుపెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్కసారిగా షాక్ తగిలేలా చేశారని విద్యుత్ చార్జీల వ్యతిరేక ఉద్యమం తీవ్రమవుతున్న దశలోనే శాసనసభ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, ఆగస్టు 28న వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ విడివిడిగా 'చలో అసెంబ్లీ'కి పిలుపు నివ్వడం జరిగిందని అడుగడుగునా పోలీసులు అడ్డంకులు కల్పించినా వేలాదిమంది కార్యకర్తలు ఇందిరాపార్కు ధర్నాచౌక్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి శాంతియుతంగా గుంపులు గుంపులుగా అసెంబ్లీ వైపు కదిలారు. ఇనుప కంచెలు, బ్యారికేడ్లతో నిలువరించే ప్రయత్నం చేసినా వాటిని తోసుకుంటూ ప్రదర్శనగా బషీర్‌బాగ్ వైపు సాగారు. బషీర్‌బాగ్ చౌరస్తాలోని ఫ్లైఓవర్ కింద పెద్దసంఖ్యలో పోలీసులను మోహరించి అశ్వికదళాలు సైతం కదంతొక్కుతూ కార్యకర్తలు చేరుకోకుండా పోలీసులు ఎక్కడికక్కడ లాఠీచార్జీలు, భాష్పవాయుగోళాలు ప్రయోగించి, గుర్రాలతో అడ్డుకునే చర్యలు తీవ్రం చేశారు. అయినప్పటికీ అసెంబ్లీ వైపునకు పరుగులు తీస్తున్న కార్యకర్తలపై చివరకు పోలీసు కాల్పులు జరపడంతో సత్తెనపల్లి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిలకు తుపాకీ గుళ్ళు తగిలి అసువులు బాశారనిఆ విధంగా బషీర్‌బాగ్ ప్రాంతం రక్తసిక్తమైందని తెలిపారు. రాష్ట్రంలో అధికారం ఉన్న, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ – ఆదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని కామ్రేడ్ రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి , బాలస్వామి. ఆశయాలను కొనసాగిస్తామని పై నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణ అనంతయ్య ఆలం భాష దస్తగిరి మౌలాలి రమేష్ వెంగళరావు పాణ్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో తలనీలాలు బహిరంగ వేలం

### రూ.51 లక్షల 77 వేలు రాబడి..!

### -గత సంవత్సరం కన్నా రూ.9.52 లక్షలు ఆదాయం.

### -ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం. ఎస్ కొత్తూరు. ఆగస్టు 28:** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం నిర్వహించిన తలనీలాలు ప్రోగు చేసుకొనెడి హక్కు గుత్త బహిరంగ వేలము వల్ల "51 లక్షల 77 వేల 777 రూపాయలు" రాబడి వచ్చినట్లు ఆలయ ఈవో యం. రామక్రిష్ణ తెలిపారు. దేవస్థానము నందు శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించెడి తలనీలాలు ఒక సంవత్సరం కాలము ప్రోగు చేసుకొనెడి హక్కు గుత్త బహిరంగ వేలము నిర్వహించగా 13 మంది సభ్యులు ఒక్కొక్కరు రెండు లక్షలు ధారావత్తు చెల్లించి పాటలో పాల్గొనగా 41 లక్ష 50 వేలకు బనగానపల్లె పట్టణం బాలాంజనేయులు హెచ్చు పాటదారునిగా నిలిచారని ఆయన తెలిపారు. అనంతరం షీల్డ్ టెండర్ బాక్స్ ఓపెన్ చేయగా ఎవ్వరు పాల్గొనలేదు. ఈ టెండర్ ఓపెన్ చేయగా గుంటూరు జిల్లా పిడుగురాళ్ల గ్రామానికి చెందిన "కాస్ మౌస్ హేర్ ఇంటర్నేషనల్" కంపెనీ వారు రూ. 51,77,777/- లు హెచ్చు పాట కోడ్ చేసి దక్కించుకున్నారని ఆయన అన్నారు. గత సంవత్సరము రూ. 42,25,500/- రాగా, ప్రస్తుతము పాట 51,77,777/- లు వచ్చినదని గత సంవత్సరము కన్నా రూ.9,52,277/- ఆదాయము వచ్చినదని అన్నారు. ఈ వేలము నంద్యాల డివిజన్ దేవాదాయ శాఖ అధికారి పి.శ్రీహరిచంద్ర రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# బ్రిడ్జి నిర్మాణం పనులు..

## లూజు మట్టితో సైడ్ ట్రాక్ నిర్మాణం.

### బురదమయం అయినా సైడ్ ట్రాక్.

### -ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు.



**ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఆగస్టు 28:**
మండలంలోని రుద్రవరం ఎర్రగుడిదిన్నె గ్రామాల ప్రధాన రహదారిలో ఉన్న వాగుపై రూ 1 కోటి 46 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అంతరాయం లేకుండా వెళ్లేందుకు సైడ్ ట్రాక్ నాణ్యతగా ఏర్పాటు చేస్తారు. అయితే రుద్రవరం ఎర్రగుడుదిన్నె ప్రధాన రహదారిలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పనులు దగ్గర సంబంధిత కాంట్రాక్టర్లు సైడ్ ట్రాక్ ను లూజు మట్టితో ఏర్పాటు చేశారు. ప్రస్తుతము వర్షాలు



కురుస్తుండడంతో లూజుమట్టి బురదమయం కావడంతో వాహనాలు దారులు ప్రయాణం చేసే సమయంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్న కంబలూరు, నుంచి సిరివెళ్ల వెళ్లే ప్రధాన రహదారి సరిగా లేకపోవడంతో నంద్యాలకు వెళ్లే ప్రయాణికులు వాహనదారులు రుద్రవరం నుంచి ఎర్రగుడిదిన్నె మీదుగా రోజు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ఈ వాహనదారులు బ్రిడ్జి దగ్గర ఏర్పాటు చేసిన సైడ్ ట్రాక్ బురదమయం కావడంతో ప్రయాణికులు వాహనదారులు మోటార్ సైకిల్ నుంచి కిందపడి గాయాల బారిన పడుతున్నారు. దీంతోఆయా గ్రామాల ప్రజలుఎన్నో ఇబ్బందులు గురవుతున్నారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు సైడ్ ట్రాక్ ను నాణ్యతగా నిర్మించి ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

# సూపర్ సిక్స్ విజయవంతం.

**-ఎన్ఎండి ఫిరోజ్**

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాలతో ఫిరోజ్ అధ్యక్షతన నంద్యాలలో స్త్రీ శక్తి భారీ ర్యాలీ విజయవంతం.**








**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:**
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఎన్టీఆర్ కాంప్లెక్స్ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో మహిళలలు భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ భారీ ర్యాలీకు నంద్యాల నియోజకవర్గ నలుమూలల నుండి మహిళలు ఉచిత బస్సులో ప్రయాణించి హాజరయ్యారు.స్త్రీ శక్తి భారీ ర్యాలీ అనంతరం మహిళలతో కలిసి ఎన్ఎండి ఫిరోజ్ స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం మా లక్ష్యం. ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, దీపం వంటి పథకాలు మహిళల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు మహిళల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.అలాగే, వైసీపీ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మడం లేదని, ప్రభుత్వ సుపరిపాలనతో ప్రతి వర్గం సంతోషంగా ఉందని ఫిరోజ్ తెలిపారు.థ్యాంక్ యూ సీఎం అంటూ సభా ప్రాంగణంలో చంద్రబాబు నాయుడు ఫోటోకు పాలాభిషేకం చేసి, మహిళలు తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.అనంతరం మహిళలతో కలిసి ఉచిత బస్సులో ప్రయాణించి వారితో నేరుగా మాట్లాడి వారి సంతోషాన్ని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రామచంద్ర రావు, జిల్లెల్ల శ్రీరాములు, మహిళా కౌన్సిలర్లు దూదేకుల జైనాబీ, శ్రీదేవి, నాగార్జున, ఖండే శ్యామ్ సుందర్ లాల్, పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, మహిళ అధ్యక్షురాలు విజయ గౌరీ, కూటమి పార్టీల మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 28:**
వినాయక నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి గురువారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహానంది మండలంలో మూడు రోజులపాటు పూజలు అందుకున్న వినాయకులను మహానందిలోని అయ్యన్నగర్, గాజులపల్లె తెలుగుగంగ కాలువలలో ఊరేగింపుతో వెళ్లి నిమజ్జనం చేసే సందర్భంలో, ఆయా మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో వెళ్లే చిన్నారులతో తల్లిదండ్రులు వెంట ఉండాలన్నారు. నిమజ్జన వేడుకల్లో పోలీసుల సూచనలను పాటించాలన్నారు. మద్యం సేవించి వినాయక నిమజ్జనాల్లో పాల్గొన్న రాదని,వినాయక నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా, నిర్వాహకులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

# బిజెపితో జగన్ అక్రమ పొత్తు

**మైనార్టీలను మోసం చేస్తున్న బిజెపి, వైసిపి**

**పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు**

**విజయవాడ,ఆఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**




వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డిది బీజేపీతో అక్రమ పొత్తు అని ఆంధప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ బీజేపీకి దత్తపుత్రుడని విమర్శించారు. గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏపీసీసీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా షర్మిల పాల్గొని మాట్లాడారు. సెక్యులర్ పార్టీ ముసుగులో మైనారిటీలను టీడీపీ, వైసీపీలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-ల ప్రయోజనాలు దెబ్బతీసే అన్ని బిల్లులకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ కొడుకు అయ్యి ఉండి ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులకు జగన్ మద్దతు ఇవ్వడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలు మైనారిటీ-లను ఉద్ధరించింది శూన్యమని విమర్శించారు వైఎస్ షర్మిల.గత పదేళ్లుగా ఇచ్చిన ఒక్క హామీని కూడా మోదీ ప్రభుత్వం ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు మైనారిటీ-ల పట్ల ద్రోహులేనని విమర్శించారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ అని మోసం చేశారని షాకింగ్ కామెంట్స్ చేశారు షర్మిల. మతతత్వ బీజేపీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేదని ఆరోపించారు. మైనారిటీ- హక్కుల పట్ల బీజేపీకి విలువ లేదని విమర్శించారు. హిందూ - ముస్లిం భాయి భాయి అనేది కాంగ్రెస్ సిద్ధాంతమని ఉద్ఘాటించారు. హిందూ - ముస్లిం, క్రిస్టియన్ మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ సిద్ధాంతమని విమర్శించారు. చిచ్చు పెట్టీ-ఆ మంటల్లో చలి కాచుకోవడం బీజేపీ సిద్ధాంతమని ఎద్దేవా చేశారు. మతం పేరుతో, విభజన పేరుతో బీజేపీ మంటలు పెడుతోందని ధ్వజమెత్తారు. మతాలుగా ఈ దేశాన్ని బీజేపీ విభజిస్తోందని ఆక్షేపించారు వైఎస్ షర్మిల. ముస్లిం చట్టాల్లో బీజేపీ వేలు పెడుతోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. సీఏఏ, వక్ఫ్ బోర్డు సవరణ, ఆర్టికల్ 370, అయోధ్య రామమందిరం లాంటి వివాదాలతో ముస్లిం మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీశారని ఫైర్ అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరో బ్రిటిషర్.. విభజించు పాలించు లాంటి బ్రిటీ-ష్ సిద్ధాంతాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. మణిపూర్, గోద్రా అల్లర్లు ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో టీ-డీపీ, జనసేన, వైసీపీలు పూర్తిగా బీజేపీ పార్టీలేనని విమర్శించారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. టీడీపీ, జనసేన బహిరంగ పొత్తు అని విమర్శించారు వైఎస్ షర్మిల. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ అని, మైనారిటీ- సబ్ ఎ÷-లాన్ అని, ముస్లిం నిరుద్యోగులకు రూ. 5 లక్షల సహాయమని, వడ్డీ లేని రుణాలని మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో మైనారిటీ-ల హక్కులు కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఉద్ఘాటించారు. ముస్లింలు, క్రిస్టియన్లు కాంగ్రెస్ పార్టీని విశ్వశిస్తున్నారని.. వారి నమ్మకాన్ని మనం నిలబెట్టు-కోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు- బ్యాంక్ మళ్లీ తిరిగి తమకు వచ్చేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని షర్మిల పిలుపునిచ్చారు.

# జిల్లాలో యూరియా సమస్య తలెత్తకూడదు.

**రైతులకు అవసరమైన యూరియా పుష్కలంగా ఉంది.**

**భూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 28:**
జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా పుష్కలంగా ఉందని ఎక్కడ కూడా యూరియా సమస్య తలెత్తకూడదని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం అమరావతి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయనంద్, ఎంఐ ట్యాంకులు, గ్రౌండ్ వాటర్, పీఎం- కుసుమ్ కు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్లు, సానుకూల ప్రజా దృక్పథం, యూరియా లభ్యత, ధర నిర్ణయం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాకు అవసరమైన యూరియా పుష్కలంగా ఉందని ఏ ఒక్క రైతు కూడా యూరియా సమస్య ఉన్నట్లు ఎక్కడ కూడా రాకూడదన్నారు.యూరియాను అధిక ధరలకు విక్రయించినట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు తమ పంటలకు ఎక్కువ మోతాదులో యూరియా వాడకూడదని అవసరం మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతులు కాలువలలో పూడిక తీత తదితర పనులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు నీటి సంరక్షణ పనులను విరివిగా చేపట్టాలన్నారు. పెన్షన్ల సమస్యపై లబ్ధిదారులతో సానుకూలంగా మానవతా దృక్పథంతో మాట్లాడి లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లాలో వంద శాతం భూ సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా భూ సమస్యలు వస్తుంటాయని వీటిపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధచూపి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు

# నష్టపరిహారం చెల్లించి ఆదుకోండి.

**వర్షానికి తడిసి రంగు మారిన మినుము లను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.**

**ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే మినుములు కొనుగోలు చేయాలి.**

**అన్ని పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించాలి. -ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు.**

**ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ ఆగస్టు 28:**
నియోజకవర్గంలోని శి రివెళ్ళ దొర్నిపాడు, చాగలమర్రి, రుద్రవరం మండలంలోని చాలా గ్రామాల్లో అత్యధికంగా మినుము, మొక్కజొన్న పంటలు ముందుస్తు కురిసిన వర్షాల వల్ల సాగు చేశారు. అత్యధికంగా మినుము పంట సాగు చేసి రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట కోత మిషన్ ఖర్చులు, కలుపు మందులు, కూలీల ఖర్చుతో కలిపి మొత్తం మీద ఒక్కొక్క ఎకరాకు సుమారు 20 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. పరిస్థితులన్నీ సజావుగా ఉంటే ఎకరాకు 6 నుండి 8 బస్తాలు దిగుబడి వస్తుందని ఆశించారు.
అయితే పంట చేతికి వచ్చిన దశలో ఆగస్టు నెలలో వరుసగా పది రోజులకు పైగా వర్షాలు కురవడం వల్ల మినుము పంట తీవ్రంగా నష్టం జరిగినది. ఫలితంగా ఎకరాకు మూడు నుండి నాలుగు బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చినది.
వాటిని కూడా కోసిన తర్వాత రోడ్లపై ఆరబెట్టుటకు రైతాంగం నానా తిప్పలు పడుతున్నారు.
అధిక వర్షం కురవడం వల్ల దిగుబడి తగ్గడమే కాకుండా ప%శీ%డిన మినుములు కూడా కాస్త రంగుమారిపోయినవి. ఇది అదునుగా భావించిన మధ్య దళారీలు గ్రామాలకు వెళ్లి క్వింటా మినుములు



రూ.2500 నుండి రూ.4000 రూపాయల లోపు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు.
ఒకవైపు వర్షాల వల్ల దెబ్బతిని మరోవైపు మధ్య దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను దోపిడీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కానీ వ్యవసాయ అధికారులు కానీ నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి కనీసం పలకరింపుకైనా రావడం లేదు.ప్రభుత్వాలు మాత్రం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు ఆళ్లగడ్డ మండలంలోని గుబగుండం, పేరాయి పల్లె, భాగ్యనగరం గ్రామాల్లో పర్యటించి పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు.
గూబగుండం వద్ద రైతులతో కలిసి మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఈ నెలలో కురిసిన వర్షానికి పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలనీ, ఆళ్లగడ్డలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి తడిసిపోయిన, రంగుమారిన పంట నంతటిని కొనుగోలు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 7800 రూపాయలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, మధ్య దళారుల దోపిడీ నుండి, అధిక వర్షాల నుండి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గత ప్రభుత్వంలో పంటల బీమా ప్రీమియం ను ప్రభుత్వమే చెల్లించేదని ఫలితంగా వాతావరణ, దిగుబడి ఆధారిత బీమా పరిహారం వల్ల రైతాంగానికి మేలు జరిగేదని, ప్రస్తుత ప్రభుత్వం పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలని నిబంధన పెట్టడంతో అత్యధిక మంది రైతులు ప్రీమియం చెల్లించలేదన్నారు.
అందువల్ల రైతాంగం అన్ని రకాలుగా నష్టపోతున్నారూ,
కావున రాష్ట్ర ప్రభుత్వమే అన్ని పంటలకు బీమా ప్రీమియం చెల్లించి రైతాంగం నష్టపోకుండా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# పాతిక సంవత్సరాలుగా కళారాధన సాంస్కృతిక సేవలు ప్రశంసనీయం..! మంత్రి ఫరూక్.

**మాతృభూమికి కళార్చన పోటీల పుస్తకాలను ఆవిష్కరించిన మంత్రి ఫరూక్.**

**సెప్టెంబర్ 1 నుండి 14వ తేదీ వరకు పాఠశాల స్థాయి బాలలకు వివిధ అంశాలలో పోటీలు.**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారంతో కళారాధన, ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:**
కళారాధన సాంస్కృతిక సంస్థ గత 24 సంవత్సరాలుగా ఆగస్టులో దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మాతృభూమికి కళార్చన పేరిట పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ఆగస్టులో జరిగిన పాఠశాలల పరీక్షల నేపథ్యంలో ఈ పోటీలను ఈ సంవత్సరం సెప్టెంబర్ 1వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పోటీల వివరాలతో రూపొందించిన పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.
కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవి కృష్ణ ల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కళారాధన సాంస్కృతిక సంస్థ ఈ సంవత్సరం రజతోత్సవ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, పాతిక సంవత్సరాలుగా నిర్విరామంగా, క్రమం తప్పకుండా అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి నంద్యాలలో కళల వైభవానికి, నంద్యాల కళా వైభవాన్ని దేశవ్యాప్తం చేయడంలో కళారాధన కృషి ప్రశంసనీయమన్నారు. డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదనరావు



**కళారాధన మాతృభూమికి కళార్చన పోటీల వివరాల పుస్తకాలు ఆవిష్కరిస్తున్న న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్.**

కళల అభివృద్ధికి కోసం చేసిన సేవలు అభినందనీయమన్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారని, కళా రత్న, ఉగాది పురస్కారాలు, కందుకూరి నాటకరంగ పురస్కారాలు, నంది పురస్కారాలు పునరుద్ధరించారని అన్నారు.
డాక్టర్ మధుసూదన్ రావు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుండి 14వ తేదీ వరకు అనేక పోటీలను పాఠశాల విద్యార్థులకు 3 వయస్సు కేటగిరీలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారంతో, కళారాధన, నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో ఈ పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.
గత 24 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఈ పోటీలను ఒక జాతీయ నాయకునికి అంకితం చేస్తూ వారి ఫోటోతో కూడిన మొమెంటోలను బహుమతులుగా అందజేస్తున్నామని, ఈ సంవత్సరం మాతృభూమికి కళార్చన పోటీలను మహా కళాకారుడు, తెలుగుజాతి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కు అంకితం చేస్తూ , ఆయన చిత్ర పటంతో కూడిన బహుమతి షీల్డ్ లు రూపొందించి అందజేస్తామన్నారు. పోటీల వివరాలకు బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న కళారాధన కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకోవడానికి 8142962974, 63 00 71 5927, 79 89 627760 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళారాధన ఉపాధ్యక్షులు ఏవిఆర్ ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి పత్తి రంగనాథ్, సంయుక్త కార్యదర్శి సోమేసుల నాగరాజు, జానపద కళా విభాగ సహాయ కార్యదర్శి రామసుబ్బయ్య, సాంకేతిక విభాగం సహాయ కార్యదర్శి షేక్ మజీద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు పాల్గొన్నారు.

### పోటీలు నిర్వహించే అంశాలు

మూడవ తరగతి వరకు సబ్ జూనియర్, నాలుగో తరగతి నుండి ఏడవ తరగతి వరకు జూనియర్, 8 9 10 వ తరగతి వారు సీనియర్ విభాగాలుగా పోటీల నిర్వహిస్తారు. లఘు చలనచిత్ర విశ్లేషణ, చిత్రపట విశ్లేషణ, కవితా రచన, లేఖ రచన, పూర్తిగా తెలుగులో మాట్లాడడం దేశభక్తి, సాధారణ, జానపద, శాస్త్రీయ పాటల పోటీలు, వాద్య సంగీతం, స్కిట్స్, మూకాభినయం, మిమిక్రీ , ఆంగ్ల రైమ్స్, పద్య పఠనం, తెలుగు, హిందీ ,ఇంగ్లీష్ భాషలలో చక్కటి చేతి రాత,కథ చెబుతా వింటారా, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, శాస్త్రీయ, జానపద, ఆధునిక, నృత్య పోటీలు, దేశభక్తి బృంద నృత్యాలు, ఏకపాత్రాభినయం, సంస్కృత శ్లోకాలు, కవితా గానం, చిత్రలేఖనం,స్పాట్ డ్రాయింగ్, క్విజ్ ,వేషధారణ పోటీలు నిర్వహిస్తారు.

# ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాలు

### రాకపోకలకు ఇబ్బందిగా మారిన వరదలు -పెనుగంచిప్రోలు నుండి మధిరకు నిలిచిన రాకపోకలు

విజయవాడ,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**

వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది.. ఒడిశా తీరాన్ని అనుకుని పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణం చేస్తోంది.. అల్పపీడన ప్రాంతం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా విస్తరించింది రుతుపవన ద్రోణి... దీని ప్రభావంతో.. రాగాల ఐదు రోజుల పాటు- ఆంధ్రప్రదేశ్‌తో పాటు- తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ.. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలో ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఇక ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాల ప్రభావం స్పష్టంగా కనపడుతోంది. జగ్గయ్యపేటలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలలో వరి, పత్తి, పొలాలు నీట మునిగాయి. కూచి వాగు వరద ప్రవాహం ఎక్కువ ఉండటంతో పెనుగంచిప్రోలు నుండి తెలంగాణ మధిరకు రాకపోకలు నిలిచాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం చందాపురం వద్ద నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఈరోజు ఉదయం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది. నల్లవాగు



ఉధృతంగా ప్రవహించడంతో నందిగామ - చందర్లపాడు మండలాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇక, మైలవరం నియోజకవర్గంలో ఉన్న ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు వద్ద ఏనుగు గడ్డ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనితో చిలుకూరు, దాములూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏనుగు గడ్డ వాగుకు పై ప్రాంతాల నుండి నీరు అధికంగా వస్తుండటంతో చిలుకూరు వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన ఇబ్రహీంపట్నంకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగు వద్ద ఎటు-వంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు- చేశారు. అవనిగడ్డలో హంసలదీవి బీచ్ గేట్లు- మూసేసారు. ఎడ్లంక గ్రామాన్ని నేడు సెంట్రల్ వాటర్ కమిషన్ సందర్శించనుంది. కృష్ణా వరదల ఉధృతికి ప్రమాదకర స్థాయిలో ఎడ్లంక గ్రామం కోతకు గురవుతోంది. ఎడ్లంక గ్రామ కోతపై హోమ్ మంత్రి అనితను, డిజాస్టర్ మేనేజ్మెంట్ సెక్రటరీ ప్రకాశ్ జైన్ ను కలసి సమస్యను స్థానిక తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ వివరించారు. తక్షణం స్పందించిన హోమ్ మంత్రి నివేదిక గ్రామంలో పరిస్థితుల అధ్యయనంను జిల్లా యంత్రాంగం ప్రారంభించింది. కోత నివారణపై అధ్యయనం చేసేందుకు ఈ సాయంత్రం ఎడ్లంకకు సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు రానున్నారు. మరోవైపు నూజివీడులో అకాల వర్షానికి ప్రధాన ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టిందని మంత్రి పార్థసారథి తెలిపారు.

# ప్రణాళిక ప్రకారం అమరావతిపై దుష్ప్రచారం

## ముంపు ప్రాంతమంటూ కథనాలు

### బురద జల్లండంతో పాటు కుట్ర రాజకీయాలు -సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్

విజయవాడ,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**

ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించారని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్‌తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు. సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్దపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు



తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన స్వేచ్ఛ మాకు లేదా అని అంటున్నారని చెప్పారు. నిజాన్ని వక్రీకరించి.. దుర్మార్గంతో అబద్ధాలు ప్రచారం చేయడం.. భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్ధాలు చెప్పే హక్కు ఎవరికీ ఉండదని పేర్కొన్నారు. హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్దాలు ప్రచారం చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థ లకు కట్టు-బడే పని చేయాలని గుర్తు చేశారు. మీడియా సమాజ శ్రేయస్సు, సమాజ హితం కోసం పని చేయాలని హితవుపలికారు. అమరావతిని ఎదగకుండా చేసే కుట్ర జరుగుతుందన్నారు. అందుకే పదే పదే అబద్దాలు ప్రచారం చేస్తూ అమరావతిపై విషం చిమ్ముతున్నారని చెప్పారు. అందరూ నడుం బిగించి అమరావతిపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలంటూ ఆలపాటి సురేష్ పిలుపునిచ్చారు. అమరావతి ముంపు ప్రాంతం కాదు..అభివృద్ధి చెందే రాజధాని అనే వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి విష ప్రచారాలను తిప్పి కొట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి సునీల్ చౌదరి, ప్రముఖ చరిత్రకారులు సాయి, వివిధ రంగాల నిపుణులు, రాజధాని ప్రాంతాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# బుడమేరకు ప్రమాదం లేదు: కలెక్టర్

విజయవాడ,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**

ఎన్టీఆర్ జిల్లాలో వరద పరిస్థితిపై హోంమంత్రి అనిత, ఇతర ఉన్నతాధికారులు ఆరా తీసినట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. బుడమేరు వద్ద వరద ఏమీ లేదని.. 3 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. పరిస్థితి అంతా నియంత్రణలోనే ఉందన్నారు. ప్రజలు భయపడాల్సిన పనిలేదని కలెక్టర్ తెలిపారు. పోతుల వాగు, నల్ల వాగు వద్ద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్‌లో కురుస్తున్న వర్షాలతో మున్నేరుకు వరద నీటి ప్రవాహం వస్తోంది. దీనివల్ల ఏపీలో ఇబ్బందికర పరిస్థితి లేదు. ప్రకాశం బ్యారేజీ వద్ద మరో గంటలో మొదటి ప్రమాద హెచ్చరికతో 95 గ్రామాలపై ప్రభావం పడుతుంది. వాళ్లకు పునరావాస కేంద్రాలు ఇప్పటికే ఏర్పాటు- చేశాం. కొండ ప్రాంతంలో ఉన్న వారు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి. పల్లె నుంచి పట్నం వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని లక్ష్మీశ తెలిపారు.

----

# కృష్ణానదికి పెరుగుతున్న వరద

## అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు

మచిలీపట్నం,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**కృష్ణానదికి వరద ప్రవాహం మెల్లగా పెరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరద ఉధృతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి కారణంగా, ఇప్పటికే 3.26 లక్షల క్యూసెక్కుల నీరు నదిలోకి విడుదల చేసినట్లు- తెలిపారు. ఈ నేపథ్యంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తోట్లవల్లూరు ప్రాంతంలో ప్రత్యేకంగా టీ-మ్ సిద్ధంగా ఉన్నట్లు- కలెక్టర్ తెలిపారు. ప్రమాదాన్ని ముందుగానే నివారించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నారు. బుడమేర ముంపు ప్రాంతంలోని ప్రజలను ముందుగానే హెచ్చరించాం అని కలెక్టర్ వెల్లడించారు. వరద నీరు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉన్నందున, ఆ ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా నదికి ఆనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ప్రయాణ వాహనాలు, తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు అన్ని సిద్ధం చేసినట్లు- జిల్లా కలెక్టర్ తెలిపారు. నది ఒడ్డున, లోతట్టు- ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారుల సూచనలను పాటించాలని కోరారు. ఎవరూ వాగులు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటు-న్నామని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని తెలిపారు.

# సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్

## 20కి పెరగనున్న కోచ్‌ల సంఖ్య

హైదరాబాద్,**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి** వందేభారత్‌కు లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా ఏడు మార్గాల్లో నడిచే వందేభారత్ రైళ్ల కోచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. దీంతో కోచ్‌ల సంఖ్య 20కి పెరగనుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి మార్గాల్లో ప్రస్తుతం 16 కోచ్‌ల వందేభారత్ నడుస్తుండగా.. దీనిని 20 కోచ్‌లకు పెంచనున్నారు. మిగతా నాలుగు మార్గాల్లో ఎనిమిది కోచ్‌ల రైళ్లు నడుస్తుండగా.. వాటి స్థానంలో 16 కోచ్‌లు అందుబాటు-లోకి రానున్నాయి. ఈ ఏడు మార్గాల్లో కోచ్‌ల అప్‌గ్రేడ్‌తోపాటు- మరిన్ని 20 కోచ్‌ల వందేభారత్ రైళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు. కొత్తగా వచ్చే 16, 8 కోచ్‌ల రైళ్లను కొత్త మార్గాల్లో ఉపయోగిస్తామన్నారు.

సికింద్రాబాద్-తిరుపతి, మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి, మదురై-బెంగళూరు కంటోన్మెంట్, దేవ్‌గఢ్-వారణాసి, హవ్‌డా-రౌర్కెలా, ఇండోర్-నాగ్‌పూర్ మధ్య నడిచే వందేభారత్ రైళ్లలో ఎక్కువ కోచ్‌లు అందుబాటు-లో ఉండనున్నాయి.ప్రస్తుతం మూడు మార్గాల్లో 16 కోచ్‌లు, నాలుగు రూట్‌లలో ఎనిమిది కోచ్‌ల వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. 16 కోచ్‌ల రైలును 20 కోచ్‌లతో, ఎనిమిది కోచ్‌ల రైళ్ల స్థానంలో 16 కోచ్‌లకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు- రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రజా సంబంధాలు) దిలీప్ కుమార్ వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (జులై 31, 2025 నాటికి) వందేభారత్ రైళ్ల రద్దీ సమాచారాన్ని పరిగణనలోకి తీసుకొని వీటిని అందుబాటు-లో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

-----

# ఏపీలో రూ. 53 వేల కోట్ల పెట్టుబడులు పెట్టే ప్రాజెక్టులకు ఆమోదం..

**%ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ఎస్ఐపీబీ**

**వేగంగా పారిశ్రామిక ప్రాజెక్టులు పూర్తవ్వాలన్న ముఖ్యమంత్రి**

**ఏరో స్పేస్, ఐటీ, ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్, ఎంఎస్ఎంఈ రంగాల్లో పెట్టుబడులు**

**రూ.53,922 కోట్ల మేర పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం**

**ఈ ప్రాజెక్టులతో 83,437 మందికి ఉద్యోగ అవకాశాలు**

**నవంబర్ 15లోగా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు**

**బిజినెస్ సెంటర్ల తరహాలో పారిశ్రామిక పార్కులతో ఎకో సిస్టం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం**

**ఆగస్టు 28,ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామిక ప్రాజెక్టులు వేగంగా పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో త్వరగా అనుమతులు ఇస్తున్నామని, అదే తరహాలో ప్రాజెక్టుల గ్రౌండింగ్ కూడా అంతే వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. రూ. 53,922 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే 30 ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 83,437 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఇక నుంచి ప్రతీ నెలా సమీక్షస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టుల్లో స్థితిగతులపై క్షేత్రస్థాయిలో మంత్రులు కూడా పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ అనుమతులు ఇచ్చిన ప్రాజెక్టుల వివరాలను, ఉత్పత్తి ప్రారంభించేందుకు ఎంత సమయం పట్టిందన్న అంశాలను విశ్లేషించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ ప్రాజెక్టు అయినా ఆలస్యం అవుతుంటే సంబంధిత సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు.

రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని, అధికారులు కూడా అదే వేగంతో పనిచేయాలని సూచించారు. మహీంద్రా ఈవీ వాహనాల ఉత్పత్తి ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేసేలా తానే స్వయంగా సంప్రదిస్తున్నానని, దీనికి అనుగుణంగా అధికారులూ కూడా స్పందించాలని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలదే ప్రధాన భూమిక**

వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలే కీలకమని, వ్యవసాయ



ఉత్పత్తులకు విలువ జోడింపుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇవి ప్రధాన భూమిక పోషిస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు పుష్కలంగా అవకాశాలున్నాయని అన్నారు.

పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అధికారులు ప్రముఖ కంపెనీలతో సంప్రదింపులు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. చిత్తూరు, అన్నమయ్య తదితర జిల్లాల్లో స్థానికంగా ఉన్న మ్యాంగో ప్రాసెసింగ్ పరిశ్రమల వల్లే రైతులకు ఎక్కువ ఇబ్బంది లేకుండా చూడగలిగామని అన్నారు. పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటకలలో ఈ తరహా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు లేవన్నారు.

**బిజినెస్ సెంటర్ల తరహాలో ఎంఎస్ఎంఈ పార్కులతో ఎకో సిస్టం**

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన ప్రాంతాల్లో మినహా మిగతా నియోజకవర్గాల్లో 3 నెలల్లో ఈ పార్కులు అందుబాటులోకి రావాలన్నారు. ఈ పారిశ్రామిక పార్కులన్నీ బిజినెస్ సెంటర్లలా చేసి ఒక ఎకో సిస్టంను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులు, భూ యజమానుల్ని కూడా ఈ పారిశ్రామిక పార్కుల్లో భాగస్వాములను చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా వారికి ఆదాయం వచ్చేలా చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో మెగా, మీడియం స్థాయిలో పారిశ్రామిక పార్కులను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ పారిశ్రామిక పార్కులకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను అనుసంధానించటంతో పాటు వాటికి ప్రామాణిక మార్గదర్శకాలను నిర్దేశించాలన్నారు.

పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ఆర్టీఐహెచ్ ద్వారా జరిగే కార్యకలాపాలను సమీక్షించాలని సీఎం సూచించారు. మరోవైపు రాష్ట్రంలోని ఆటోనగర్ లలో రెడ్, ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమలకు తదుపరి అనుమతులు రాకపోవటంపై సమీక్షించిన సీఎం దీనికి తగిన కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఏపీకి పరిశ్రమలు రావటం ముఖ్యమన్న సీఎం.. ఇంధన ఉత్పత్తి, ఐటీ, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్, మైనింగ్ ఆధారిత వాల్యూ చైన్ పరిశ్రమల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు. అలాగే ఐటీ రంగంలో వర్క్ ఫ్రమ్ హోమ్, కో-వర్కింగ్ స్పేస్ లను ఏర్పాటు చేయాలన్నారు.

మరోవైపు గత పాలకులు తిరుపతి వేంకటేశ్వరస్వామి ఏడుకొండల పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తించారని, కొండను ఆనుకుని హోటల్ నిర్మాణానికి స్థలం కేటాయించిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయంగా స్థలం చూపామని అన్నారు. దీనిపై కొందరు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె.విజయానంద్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# టాలీవుడ్ హీరోయిన్‌తో పృథ్వీ షా డేటింగ్

టీమిండియా క్రికెటర్ పృథ్వీ షా మరోసారి వార్తల్లో నిలిచాడు. రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్, టాలీవుడ్ హీరోయిన్ అకృతి అగర్వాల్‌తో కలిసి వినాయక చవితి పూజల్లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోస్ అకృతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇద్దరూ గణేశుడి విగ్రహం పక్కన నిలబడి ఉన్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పెయిర్ బాగుంది అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అకృతి అగర్వాల్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో టిక్‌టాక్‌లో డ్యాన్స్ వీడియోలు చేసి పాపులర్ అయ్యారు. దేశంలో టిక్‌టాక్ నిషేధించబడిన తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్‌పై దృష్టి పెట్టారు. ఇప్పుడు ఆమెకు 3.3 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్ ఛానెల్‌కు 88.8 వేలమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో విడుదలైన 'త్రిముఖ' అనే టాలీవుడ్ మూవీలో ఆకృతి హీరోయిన్‌గా నటించారు. బాలీవుడ్ ఆరంగేట్రంకు సిద్ధమవుతున్నారు. ఫామ్ కోల్పోయిన ప్రథ్వీ షా భారత జట్టులో చోటు కోల్పోయాడు. ముంబై క్రికెట్ అసోషియేషన్‌కు టాటా చెప్పిన అతడు.. ప్రస్తుతం మహారాష్ట్రకు ఆడుతున్నాడు. బుచ్చిబాబు టోర్నీ 2025లో ఆడుతున్న ప్రథ్వీ షా.. ఛత్తీస్‌ఘడ్ (111)పై సెంచరీ చేశాడు. తమిళనాడుపై కూడా హాఫ్ సెంచరీ బాది సత్తాచాటాడు. లక్నోకు చెందిన అకృతి అగర్వాల్.. ముంబైలో చదువుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కెరీర్ ప్రారంభించి నటిగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 3.3 మిలయన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇటీవల విడుదలైన త్రిముఖ చిత్రంలో కూడా ఆమె నటించింది. అకృతి అగర్వాల్‌కు సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. పృథ్వీ షా, ఆకృతి గతంలో చాలా సార్లు కలిసి కనిపించారు. జులైలో పృథ్వీ షా షేర్ చేసిన ఓ ఫొటో కింద అకృతి కామెంట్ చేసింది. అప్పుడే ఈ ఇద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. తాజాగా ఈ ఇద్దరూ కలిసి గణపతి పూజ చేయడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. పృథ్వీ షా గతంలో ప్రాచీ సింగ్, నిధి తపాడియాతో కూడా డేటింగ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా దూరమయ్యాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టు నుంచి తప్పుకున్న పృథ్వీ షా మహారాష్ట్ర తరఫున తన ప్రయాణాన్ని ఘనంగా ప్రారంభించాడు. తమిళనాడు వేదికగా సాగుతున్న బుచ్చిబాబు టోర్నీలో మహారాష్ట్ర తరపున అరంగేట్ర మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు.

# నేటి నుంచే కబడ్డీ పండుగ

**• పీకేఎల్ సరికొత్త సీజన్ ప్రారంభం • విశాఖపట్టణం వేదికగా అకురార్పణ**




కబడ్డీ క్రీడను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) సరికొత్త సీజన్‌కు సర్వం సిద్ధమైంది. విశాఖపట్టణం వేదికగా దేశీయ కబడ్డీ లీగ్ ప్రారంభం కానుండగా ఈవెంట్‌కు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతీయ క్రీడా దినోత్సవాన వైజాగ్‌లో కబడ్డీ పండగ ప్రారంభం కానుంది. ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరుకానున్నాయి. పీకేల్ కొత్త సీజన్ విశేషాలు ఇలా ఉన్నాయి. కోట్లాది మంది కబడ్డీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఆరంభ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్ ఢీ కొట్టనుంది. ఈసారి వినూత్న మార్పులతో సరికొత్త ఉత్సాహం, ఉత్కంఠమైన పోరాటాలతో ఈ సీజన్ ప్రేక్షకులకు కనువిందు చేయనుంది. ఏడేళ్ల తర్వాత వైజాగ్‌కు ఈ లీగ్ తిరిగి వస్తోంది. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రారంభం కానుండడంతో పెద్ద స్థాయిలో క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు, ఫేవరెట్ అయిన తెలుగు టైటాన్స్.. తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి. కొత్త సీజన్ కు శ్రీకారం చుడుతూ గురువారం వరుణ్ బీచ్‌లోని నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం క్రీడాకారులు, నిర్వాహకుల ఉత్సాహంతో నిండిపోయింది.



## అత్యధిక స్కోర్లు చేసిన జట్లలో


# భారత్ అగ్రస్థానం

**• ఆసియా కప్ టీ20 చరిత్రలో రికార్డు**

టీ20 క్రికెట్ అంటే పరుగుల పండుగ. బ్యాటర్లకు ఎక్కువగా కలిసొస్తుందని క్రికెట్ ప్రేమికులు కూడా భావిస్తారు. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో జరుగుతుంది. బ్యాట్స్‌మెన్‌లు భారీ స్కోర్‌లతో జట్టుకు విజయాలు అందించారు. అయితే ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. పాకిస్తాన్ 2022 సంవత్సరం షార్జాలో జరిగిన మ్యాచ్‌లో హాంకాంగ్ బౌలర్లను ఉతికారేసింది. పాక్ కెప్టెన్ బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ చేసిన భారీ భాగస్వామ్యంతో 193 పరుగులు చేసి ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని ఇచ్చింది. ఈ స్కోరు ఆసియా కప్ %ు%20 చరిత్రలో పాకిస్తాన్ జట్టుకు అత్యధిక స్కోరు. భారత్ జట్టు చేసిన స్కోరు ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉంది. భారత్ 2022లో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. ఇండియా 20 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి 192 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ అద్భుత బ్యాటింగ్‌తో భారత్ భారీ స్కోర్ సాధించింది. ఈ మ్యాచ్ లో హాంకాంగ్ ఓడిపోయింది. శ్రీలంకతో 2022లో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 8 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. శ్రీలంక జట్టు 19.2 ఓవర్లలో బంగ్లా ఇచ్చిన లక్ష్యాన్ని ఛేదించింది. ఈ ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లు అద్భుతంగా రాణించి జట్టును గెలిపించారు. బంగ్లాదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 183 పరుగులు చేసింది. అయితే, ఇంత పెద్ద స్కోరు చేసినా బౌలర్లు డిఫెండ్ చేయలేకపోయారు. శ్రీలంక చివరి ఓవర్లలో అద్భుతమైన బ్యాటింగ్‌తో భారీ లక్ష్యాన్ని ఛేదించింది. టోర్నమెంట్‌లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది.

## రాజమౌళిపై

# ధోనీ ప్రశంసల జల్లు



సౌతిండియాలో సూపర్ స్టార్ రజినీకాంత్‌తో పాటు సూర్య అంటే తనకు చాలా ఇష్టమని టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తెలిపాడు. సమయం దొరికితే వారి సినిమాలు చూస్తానని చెప్పాడు. గతంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ.. ఫేవరేట్ హీరోలకు గురించి ప్రశ్నించగా ఈ వ్యాఖ్యలు చేశాడు. సూర్యకు చెందిన సింగమ్ మూవీని సబ్‌టైటిల్స్‌తో చూశానని, బాగా నచ్చిందని కూడా ధోనీ చెప్పాడు రజినీకాంత్ అంటే తనకు చిన్నప్పటి నుంచి ఇష్టమని ధోనీ అనేక ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. రజినీకాంత్‌కు తాను డైహార్డ్ ఫ్యాన్ అని, ఆయన సినిమాలు చిన్నప్పటి నుంచి చూసేవాడినన్నాడు. తెలుగు హీరోల గురించి ధోనీ ఎక్కడా నేరు ప్రస్తావించకున్నా.. అల్లు అర్జున్, మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు చూస్తారనే ప్రచారం ఉంది. తన జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఎంఎస్ ధోనీ అన్‌టోల్డ్ స్టోరీస్ మూవీకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరగ్గా.. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమౌళిపై ధోనీ ప్రశంసల జల్లు కురిపించాడు. రాజమౌళి సినిమాలంటే తనకు ఇష్టమని, ఆయనతో కలిసి వేదిక పంచుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ధోనీ తన సొంత నిర్మాణ సంస్థ 'ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా తమిళంలో 'లెట్స్ గెట్ మ్యారీడ్' (%ూ+వీ%) అనే సినిమాను నిర్మించారు. ఈ సినిమా తెలుగులోకి కూడా రిలీజ్ అయ్యింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ధోనీ సతీమణి సాక్షి సింగ్ పాల్గొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే తనకు ఇష్టమని తెలిపింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ లేని రోజుల్లోనే హిందీలోకి డబ్ అయిన అల్లు అర్జున్ సినిమాలను యూట్యూబ్‌లోని గోల్డ్‌మైన్ ప్రొడక్షన్స్ ఛానెల్‌లో చూసేదాన్ని. అల్లు అర్జున్‌కు సంబంధించిన అన్ని సినిమాలను చూశాను. నేను అల్లు అర్జున్‌కు పెద్ద అభిమానిని. ప్రస్తుతానికి ఆయనతో సినిమా తీసేంత బడ్జెట్ మా దగ్గర లేదు. కానీ భవిష్యత్తులో తప్పకుండా ప్రయత్నిస్తాం'అని సాక్షి సింగ్ చెప్పుకొచ్చారు.

## 2027 వన్డే ప్రపంచకప్‌లో

# ఆడటమే నా లక్ష్యం

**నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు**

**ఆటపై విసుగు వచ్చేవరకే ఆడుతూనే ఉంటాను**

**టీమ్ ఇండియాకు సీనియర్ ప్లేయర్ మహ్మద్ షమీ**



టీమ్ ఇండియాకు సీనియర్ ప్లేయర్ మహ్మద్ షమీ తన రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలకు చెక్ పెట్టాడు. ఇప్పటికే ముగ్గురు సీనియర్ క్రికెటర్లు టెస్టులకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో తన పేరు కూడా జాబితాలో ఉందన్న రూమర్స్‌పై షమీ స్పష్టతనిచ్చాడు. రెండేళ్లుగా టెస్టు క్రికెట్ ఆడని షమీ గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నా, 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటం తన లక్ష్యమని చెప్పాడు. "నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు. ఆటపై విసుగు వచ్చేవరకే ఆడతాను. ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశం లేకపోతే దేశవాళీ క్రికెట్‌లో కొనసాగుతా. నేను రిటైర్ అయితే ఎవరి జీవితాలు బాగుపడతాయో చెప్పండి అప్పుడు ఆలోచిస్తా. అంతవరకు ఇలాంటి ఊహాగానాలకు విలువే లేదు" అని షమీ స్పష్టం చేశాడు. తాజాగా తన ఫిట్‌నెస్ పరిస్థితిని కూడా వివరించాడు. "గత రెండు నెలల్లో శరీర బరువును కంట్రోల్ చేశా. నైపుణ్యాలను పదును పెట్టా. సుదీర్ఘంగా స్పెల్స్ వేసేలా ప్రాక్టీస్ చేస్తున్నా. ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో కూడా కష్టపడి సాధన చేశా. ఇప్పుడు అన్ని విషయాల్లో కంఫర్ట్‌గా ఉన్నా" అని చెప్పాడు. "నాకు ఇప్పటికీ ఒక కల ఉంది వన్డే వరల్డ్‌కప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలి. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఫైనల్‌కు చేరాం. అభిమానుల మద్దతుతో అక్కడికి వెళ్లాం. కానీ ఫైనల్లో కొంచెం అదృష్టం కలిసి వచ్చిఉంటే ట్రోఫీ మనదే అయ్యేది" అని షమీ గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి షమీ రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలు కేవలం గాలివార్తలేనని తాను ఇంకా టీమ్‌ఇండియాకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు. ఇటీవల షమీ ప్రత్యేక మైలురాయిని చేరుకున్నాడు. వేగంగా 200 వన్డే వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన రెండో వేగవంతమైన బౌలర్‌గా నిలిచాడు. కేవలం 104వ మ్యాచుల్లో ఈ ఘనతను సాధించాడు. 133 మ్యాచుల్లో ఈ రికార్డు అందుకున్న భారత మాజీ పేసర్ అజిత్ అగార్కర్‌ను అధిగమించాడు. ఓవరాల్‌గా మిచెల్ స్టార్క్ (102) షమీ కంటే ముందున్నాడు. ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. తన ఖాతాలో 60 వికెట్లు వేసుకున్నాడు. అతడి తర్వాత జహీర్ ఖాన్ (59), జవగల్ శ్రీనాథ్ (47) ఉన్నారు. షమీ తన చివరి వన్డే మ్యాచ్‌ను 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో ఆడాడు. అదే ఐసీసీ వన్డే ప్రపంచ కప్ 2023 ఫైనల్ మ్యాచ్. ఆ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా పరాజయంపాలై వరల్డ్ కప్‌ను చేజార్చుకుంది. ఆ తర్వాత గాయం కారణంగా షమీ అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమయ్యాడు. ఇటీవలే ఇంగ్లాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో షమీ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. ఆఖరి రెండు మ్యాచ్‌లు ఆడాడు. అయితే ఒక మ్యాచ్‌లో వికెట్లేమీ తీయలేదు. మరో టీ20లో మాత్రం మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

# ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్‌గా రియాన్ పరాగ్



బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా ప్రారంభమైన దులీప్ ట్రోఫీ టెస్ట్ టోర్నమెంట్‌లో పలు అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. మొదట నిర్ణయించిన కెప్టెన్లు అనారోగ్యం, గాయాల కారణంగా దూరంగా ఉండటంతో జట్టు నాయకత్వంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్‌గా మొదట ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు. అయితే గాయం కారణంగా అతను టోర్నమెంట్ నుండి తప్పుకున్నాడు. అతని స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించారు. కానీ దురదృష్టవశాత్తు ఈశ్వరన్ కూడా జ్వరంతో బాధపడుతుండటంతో ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో యువ ఆటగాడు రియాన్ పరాగ్ ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. అదే సమయంలో నార్త్ జోన్ జట్టుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించాల్సి ఉంది. కానీ అనారోగ్యం కారణంగా అతను కూడా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో అంకిత్ కుమార్ నార్త్ జోన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఈస్ట్ జోన్ కెప్టెన్ ర్యాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నిర్ణయంతో నార్త్ జోన్ ముందుగా బ్యాటింగ్‌కు దిగింది. పరాగ్ నాయకత్వంలో భారత సీనియర్ ఆటగాళ్లు మొహమ్మద్ షమీ, ముఖేష్ కుమార్ ఈస్ట్ జోన్ తరపున బరిలోకి దిగడం విశేషం. నార్త్ జోన్ ప్లేయింగ్ 11: శుభమ్ ఖజురియా, అంకిత్ కుమార్ (కెప్టెన్), యష్ ధుల్, ఆయుష్ బడోని, కన్హయ్య వాధవన్ (వికెట్ కీపర్), సాహిల్ లోత్రా, నిశాంత్ సింధు, హర్షిత్ రాణా, ఆకిబ్ నబీ దార్, మయాంక్ డాగర్, అర్ష్‌దీప్ సింగ్. ఈస్ట్ జోన్ ప్లేయింగ్ 11: ఉత్కర్ష్ సింగ్, శరణ్‌దీప్ సింగ్, విరాట్ సింగ్, రియాన్ పరాగ్ (కెప్టెన్), కుమార్ కుషాగ్రా (వికెట్ కీపర్), శ్రీదామ్ పాల్, సూరజ్ సింధు జైస్వాల్, ముఖ్తార్ హుస్సేన్, మహ్మద్ షమీ, మనీషి, ముఖేష్ కుమార్.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఆసక్తికరంగా తేజ సజ్జ 'మిరాయ్' ట్రైలర్




టాలీవుడ్ యువ నటుడు తేజ సజ్జ నటిస్తున్న తాజా చిత్రం 'మిరాయ్'. యాక్షన్–అడ్వెంచర్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. సినిమా విడుదలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేస్తూ మూవీ ట్రైలర్‌ను ఈ రోజు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. భారీ చిత్రాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జీ. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తేజ సజ్జ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ సినిమాలో భారీ తారాగణం ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ముఖ్యంగా నటుడు మంచు మనోజ్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు శ్రియ శరణ్, జగపతి బాబు, జయరామ్ వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాను సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

# ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చిన నివేదా పేతురాజ్..
## వ్యాపారవేత్తతో ఏడడుగులు






ప్రముఖ టాలీవుడ్ నటి నివేదా పేతురాజ్ తన అభిమానులకు ఓ తీపి కబురు అందించారు. త్వరలోనే తాను వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తనకు కాబోయే భర్తను పరిచయం చేస్తూ, ఇప్పటికే తమ నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని వెల్లడించారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫొటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.నివేదా పేతురాజ్ వివాహం చేసుకోబోయే వ్యక్తి పేరు రాజ్‌హిత్ ఇబ్రాన్. ఆయన ఒక వ్యాపారవేత్త అని సమాచారం. రాజ్‌హిత్ దుబాయ్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అనే ప్రచారం జరుగుతోంది. వీరి వివాహ వేడుక ఈ ఏడాది చివరి నాటికి జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ వేడుకను ఎలాంటి ఆడంబరాలు లేకుండా కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో నిరాడంబరంగా నిర్వహించాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. పెళ్లికి సంబంధించిన మరిన్ని అధికారిక వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.నివేదా పెళ్లి వార్త తెలియగానే ఆమె అభిమానులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా కొత్త జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. చాలామంది ఆమె కాబోయే భర్త వివరాల కోసం ఆసక్తిగా వెతుకుతున్నారు.తమిళ చిత్రం 'ఒరు నాల్ కూతు'తో నటిగా అరంగేట్రం చేసిన నివేదా, 'మెంటల్ మదిలో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'అల వైకుంఠపురములో', 'చిత్రలహరి', 'బ్రోచేవారెవరురా', 'దాస్ కా ధమ్కీ' వంటి విజయవంతమైన చిత్రాలలో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

# 'ఓజీ' మెలోడీ ట్రీట్..
# 'సువ్వి సువ్వి' వచ్చేసింది!



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' చిత్రం నుంచి మరో అప్‌డేట్ వచ్చేసింది. వినాయక చవితి పండగను పురస్కరించుకుని చిత్ర బృందం ఈ రోజు ఉదయం 10:08 గంటలకు 'సువ్వి సువ్వి' పేరుతో రెండో పాటను విడుదల చేసింది. ఇది పూర్తి రొమాంటిక్ మెలోడీ సాంగ్ కాగా, ఇందులో పవన్ కల్యాణ్, హీరోయిన్ ప్రియాంకా అరుల్ మోహన్ మధ్య కెమిస్ట్రీని అందంగా చిత్రీకరించారు. పండగ వాతావరణంలో సాగే ఈ పాట అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.ఇప్పటికే విడుదలైన తొలి పాట 'ఫైర్ స్ట్రోమ్' సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. తెలుగు, ఇంగ్లీష్, జపనీస్ పదాలతో సాగిన ఆ పాట సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. హీరోయిజాన్ని ఎలివేట్ చేసే ఆ పాట తర్వాత, ఇప్పుడు పూర్తి భిన్నంగా ఓ ప్రేమ గీతాన్ని విడుదల చేయడం ద్వారా 'ఓజీ'లో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయని చిత్ర యూనిట్ సంకేతాలిచ్చింది.ఇదిలా ఉండగా.. గత కొన్ని రోజులుగా 'ఓజీ' షూటింగ్ ఇంకా పూర్తి కాలేదని, సినిమా విడుదల వాయిదా పడవచ్చని కొన్ని ప్రచారాలు జరిగాయి. ఈ పుకార్లకు చిత్ర బృందం తాజాగా చెక్ పెట్టింది. సినిమా చిత్రీకరణ మొత్తం పూర్తయిందని, ముందుగా ప్రకటించినట్టుగానే సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రావడం ఖాయమని స్పష్టం చేసింది. అంతేకాకుండా అమెరికాలో సెప్టెంబర్ 24 నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయని, దీనికి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్‌ను ఈ నెల 29 నుంచి మొదలుపెట్టనున్నట్లు తెలిపింది.డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రకాశ్ రాజ్, శ్రియా రెడ్డి, హరీశ్ ఉత్తమన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వరుసగా పాటలను విడుదల చేస్తూ సినిమా ప్రమోషన్లలో వేగం పెంచిన 'ఓజీ' టీం, సినిమాపై హైప్‌ను మరింత పెంచుతోంది.

# లేహ్ లో చిక్కుకుపోయిన మాధవన్..
## వర్షాలకు విమానాలు రద్దయ్యాయని వెల్లడి




జమ్మూకశ్మీర్ లో వర్షాల కారణంగా విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పలు విమానాలను అధికారులు రద్దు చేశారు. దీంతో ప్రముఖ నటుడు మాధవన్ లేహ్ లో చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని ఆయన తన ఇన్ స్టా ఖాతాలో పంచుకున్నారు. వర్షాల కారణంగా విమానాలు రద్దవడంతో లేహ్ లోనే ఉండిపోవాల్సి వచ్చిందని, ఇది 17 ఏళ్ల నాటి సంగతిని గుర్తుచేసిందని చెప్పారు. తాను లధఖ్ ను సందర్శించిన ప్రతిసారీ ఇలానే జరుగుతుందని చెప్పుకొచ్చారు.
2008లో త్రీ ఇడియట్స్ సినిమా షూటింగ్ కోసం లధఖ్ వచ్చినప్పుడు కూడా ఇలానే జరిగిందని మాధవన్ చెప్పారు. అప్పుడు విపరీతంగా మంచు కురవడంతో విమానాశ్రయాలు మూసివేశారని వివరించారు. దీంతో షూటింగ్ కోసం వచ్చిన నటీనటుల బృందం మొత్తం ఇక్కడే ఉండిపోవాల్సి వచ్చిందని తెలిపారు. అయితే, ఈ ప్రాంతం ఎలా ఉన్నప్పటికీ అందంగానే ఉంటుందని వివరించారు.

# విజయ్ కాంత్ కుమారుడితో
# 'కెప్టెన్ ప్రభాకర్ 2'



విజయ్ కాంత్ ప్రధానపాత్రలో ఆర్కే సెల్వమణి రూపొందించిన 'కెప్టెన్ ప్రభాకర్'(1991) ఇండియన్ సినిమా హిస్టరీలో మేటి క్లాసిక్స్‌లో ఒకటిగా నిలిచింది. గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ జీవితం ఆధారంగా రూపొందించిన ఈ చిత్రంలో విజయ్ కాంత్ అటవీ శాఖ అధికారి(ఐ.ఎఫ్.ఎస్) అద్భుతంగా నటించారు. ఈ చిత్రంలో రమ్యకృష్ణ కథానాయికగా నటించారు. వీరభద్రన్ పాత్రలో మన్సూర్ అలీఖాన్ నటనకు గొప్ప పేరొచ్చింది. ఇప్పుడు ఈ సినిమాని దాదాపు 34 ఏళ్ల అనంతరం రీమాస్టర్ చేసి నాణ్యమైన వెర్షన్ ని రీరిలీజ్ చేయగా, అద్భుత స్పందన వచ్చింది. విజయ్ కాంత్ ఫ్యాన్స్ థియేటర్లలో సందడి చేసారు. చిత్ర దర్శకుడు ఆర్కే సెల్వమణి ఈ క్లాసిక్ సినిమాని వీక్షించేందుకు కెప్టెన్ అభిమానులతో పాటు పాత జనరేషన్, యువతరం కూడా విచ్చేయడంపై ఆనందం వ్యక్తం చేసారు. నేటి జెన్ జెడ్ కిడ్స్ కూడా థియేటర్లలో సినిమాని వీక్షించేందుకు ఆసక్తిని కనబరిచారని తెలిపారు. కెప్టెన్ ప్రభాకర్ కొనసాగింపు కథతో సీక్వెల్ ని తెరకెక్కించే ఆలోచన కూడా ఉందని ఈ సందర్భంగా దర్శకుడు సెల్వమణి వ్యాఖ్యానించారు. విజయ్ కాంత్ కుమారుడు షణ్ముగ పాండియన్ కూడా తన తండ్రిలానే నటించగలడు. ఇప్పుడు సీక్వెల్ ని షణ్ముగ పాండియన్ కథానాయకుడిగా రూపొందిస్తామని కూడా తెలిపారు. కెప్టెన్ ప్రభాకర్ (ఐఎఫ్ఎస్) కథతో సమానమైన స్థాయి ఉన్న కథను రూపొందిస్తామని కూడా చెప్పారు.



# రాజాసాబ్ కొత్త డేట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న మూవీల్లో ది రాజాసాబ్ కూడా ఒకటి. హారర్ కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఆ సినిమాకు స్టార్ డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తున్న ఆ సినిమాను ప్రముఖ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ చివరి దశలో ఉండగా.. డిసెంబర్ 5వ తేదీన సినిమా రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. కానీ కొంతకాలంగా సంక్రాంతికి మూవీ విడుదల అవుతుందని జోరుగా ప్రచారం సాగుతోంది. ఆ తర్వాత టీజీ విశ్వప్రసాద్.. ఓ ఇంటర్వ్యూలో తెలుగు ఆడియన్స్ సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయమంటున్నారని చెప్పారు. కానీ నార్త్ వాళ్లు డిసెంబర్ లో విడుదల చేయమంటున్నారని తెలిపారు. దీంతో సంక్రాంతికి ప్రభాస్ రానున్నారని అంతా అనుకుంటున్నారు. కానీ దానిపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. అదే సమయంలో విశ్వప్రసాద్ నిర్మిస్తున్న మరో మిరాయ్ మూవీ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా జరిగింది. సెప్టెంబర్ 12న రిలీజ్ కానున్న ఆ సినిమా ట్రైలర్ ను గురువారం ఉదయం రిలీజ్ చేశారు. ఆ సమయంలో ప్రెస్ మీట్ నిర్వహించగా, విశ్వప్రసాద్ కూడా అటెండ్ అయ్యారు. అప్పుడు రాజాసాబ్ విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు. "రాజాసాబ్ గురించి చాలా డౌట్స్ ఉన్నాయి.. డిసెంబర్ 5న వస్తుందా.. సంక్రాంతి వస్తుందా" అని ఓ మీడియా ప్రతినిధి అడగ్గా.. వెంటనే మనోజ్ అందుకున్నారు. అది రాజాసాబ్ ప్రెస్ మీట్ లో అడగండని చెప్పారు. వెంటనే ప్రొడ్యూసర్ గారు ఇక్కడ ఉన్నారు కాబట్టి అని అంటుండగా.. హాలో హాలో అంటూ మనోజ్ ఫన్ చేశారు. ఇంతలో విశ్వప్రసాద్.. రెస్పాండ్ అయ్యారు. రాజాసాబ్ మూవీ వచ్చే ఏడాది జనవరి 9వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఇప్పుడు ఆ విషయం వైరల్ గా మారింది. మొత్తానికి క్లారిటీ ఇచ్చేశారని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. సంక్రాంతి బరిలోకి ప్రభాస్ అన్న అంటూ ట్రెండ్ చేస్తున్నారు. ఇది మామూలు అప్డేట్ కాదని.. సినిమా కోసం వెయిటింగ్ అని చెబుతున్నారు.